


www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNESDAY 10TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 165 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 10 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 165 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

### ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు



## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం

# అందించండి

-వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి
-రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి
-కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సీఎం రేవంత్ వినతి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ- అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు. ఈ భేటీ-లో పలు



## ఉపరాష్ట్రపతిగా

# రాధాకృష్ణన్ ఎన్నిక



### 452 ఓట్లు పొందిన రాధాకృష్ణన్
### సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:**
ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటలకు ముగియగా, ఓట్ల లెక్కింపు అనంతరం రాత్రి 7:30 గంటలకు ఫలితాలు వెలువరించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా, ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు- వచ్చాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికలో మొత్తం 97 శాతం పోలింగ్ నమోదైంది. 768 మంది ఎంపీలు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. 13 మంది మినహా మిగతా ఎంపీలంతా ఓటు వేశారు. ఇలా ఉండగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో అధికార

## ప్రజాకవి కాళోజికి సీఎం

# రేవంత్ నివాళి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:**
ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆమనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. ఢిల్లీలోని తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువు ఎంపీలు. కాళోజీ చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతనం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- వేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు
బయలుదేరారు.



## ఈ-కార్ రేస్ కేసులో కీలక

# పరిణామం

### ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన ఎసిబి
### గవర్నర్ అనుమతి కోరే అవకాశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 9:**
ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటు చేసు కుంది. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఏసీబీ స్పీడ్ పెంచింది. ఈ కేసుకు సంబంధించిన నివేదికను ఏసీబీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి ఇవ్వాలని నివేదిక పంపారు. ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ ప్రశ్నించింది. అనుమతి రాగానే ఇద్దరిపై ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్టు- సమాచారం. ఫార్ములా-ఈ కార్ రేసింగ్

## కేసీఆర్ స్ఫూర్తితో

# జాగృతి పోరాటం

### అందరినీ కలుపుకుని సామాజిక తెలంగాణ కోసం పోరు
### జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, సెప్టెంబర్ 9:**
కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తామని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగానూ అంజలి ఘటించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. ఉన్నతమైన ఆశయాలతో అడుగు వేయాలని ఆలోచిస్తున్నాం. ఉన్నతమైన లక్ష్యం దిశగా సంప్రదింపులు జరుగుతున్నాయి. సామాజిక తెలంగాణ



## నేపాల్‌లో ముదరిన రాజకీయ సంక్షోభం

### దేశ అధ్యక్షుడు, ప్రధానులతో సహా మంత్రుల రాజీనామా



## గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

-మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి
-కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించంది
-తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం



### ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం

# అందించండి

కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు- ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు- అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు-, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కూడా ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక

ఎన్‌డిఎ కూటమి నుంచి సీపీ రాధాకృష్ణన్, ఇండీ కూటమి నుంచి బి.సుదర్శన్‌రెడ్డి పోటీ- చేసిన సంగతి తెలిసిందే.ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరులో అంతిమ విజయం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ నే వరించింది. భారత రాష్ట్ర సమితి, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు ఓటు వేయలేదు. ఉపరాష్ట్రపతి అభ్యర్థులుగా ఎన్డీయే తరఫున సీపీ రాధా కృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీ- చేశారు. పార్లమెంట్ నూతన భవనంలోని 'ఎఫ్-101 వసుధ'లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. అధికార ఎన్డీయే కూటమి తరపు సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి నుంచి బి. సుదర్శన్ రెడ్డి పోటీలో ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం.. మంగళవారం సాయంత్రం 5గంటలకు పోలింగ్ ముగిసింది.. సాయంత్రం 6 గంటలకు ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టారు. 96 శాతం మంది సభ్యులు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం పార్లమెంట్ భవనం లోపల పోలింగ్ బూత్‌లను ఏర్పాటు- చేసింది.లోక్‌సభ,రాజ్యసభ సభ్యులు తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. బ్యాలెట్ రహస్య ఓటు- ద్వారా జరుగుతుంది.లెక్కింపు పూర్తయిన తర్వాత సాయంత్రం తర్వాత ఫలితాలు ప్రకటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఓటింగ్ మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. ప్రధానిమోదీ మొదటి ఓటు- వేశారు. రహస్య బ్యాలెట్ విధానం ద్వారా నిర్వహించే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పార్లమెంటు- సభ్యులు పార్టీ విప్‌లకు కట్టు-బడి ఉండరు. ఎన్నికలకు ముందు బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ,కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు రెండూ తమ ఎంపీలతో ఈ పక్రియ గురించి వారికి వివరించడానికి సమావేశాలు నిర్వహించి మాక్ పోల్స్ నిర్వహించాయి.

## కేసీఆర్ స్ఫూర్తితో

# జాగృతి పోరాటం

సాధించే వరకు జాగృతి కార్యకర్తలు విశ్రమించబోరని అన్నారు. సామాజిక తెలంగాణ సాధన కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాం. కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తాం. కాళోజీ స్ఫూర్తితోనే అందరమూ పని చేశాం.. పని చేస్తాం. ఐలమ్మ స్ఫూర్తితో అందరూ విజృంభించి అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు.. మంగళవారం నాడు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని జాగృతి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి కవిత నివాళులర్పించారు. ఇదే సమయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ జాగృతి కృషి చేస్తుందన్నారు. ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు వస్తామని.. సామాజిక తెలంగాణ సాధించేవరకు జాగృతి కృషి చేస్తుందని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు జాగృతి కృషి చేస్తుందన్నారు. తెలంగాణ సాధనలో బొంత పురుగునైనా ముద్దాడుతానన్న కేసీఆర్ స్ఫూర్తితో ముందుకు పోతామని కవిత చెప్పుకొచ్చారు. లెఫ్ట్ టు- రైట్ అందర్నీ కులుపుకుని ముందుకు వెళతామన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి వచ్చుంటే సామాజిక తెలంగాణ కోసం కృషి చేసేవారని కవిత పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుని రాజకీయంగా ముందుకు వెళతామని స్పష్టం చేశారామె. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపైనా కీలక కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచే హైదరాబాద్‌కు తాగునీటి కోసం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారన్నారు. రూ. 1500 కోట్ల ప్రాజెక్టును రూ. 7,500 కోట్లకు పెంచారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల సొమ్మును మెగా కృష్ణా రెడ్డికి దోచి పెడుతున్నారంటూ కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. కుంభకోణంలో భాగంగానే ప్రాజెక్టు అంచనాలు పెంచారని ఆరోపించారు.

ఉపరాష్ట్రపతి ఎన్నికపై జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డి గెలవాలని ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతి పదవికి సుదర్శన్ రెడ్డి వన్నె తెస్తారని పేర్కొన్నారు. రాజ్యాంగం పట్ల జస్టిస్ సుదర్శన్ రెడ్డికి అంకితభావం ఉందన్నారు.

# నేపాల్‌లో ముదరిన రాజకీయ సంక్షోభం

ఖాట్మండ్,సెప్టెంబర్ 9:నేపాల్ లో రాజకీయ సంక్షోభం, యువత హింసాత్మక ఆందోళనల నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలి ,నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ తమ పదవులకు రాజీనామా చేశారు. జనరల్ జెడ్ యువత నిరసనలు హింసాత్మకంగా మారడంతో దేశం అట్టుడికి పోతోంది. దీంతో ప్రధాని, నేపాల్ అధ్యక్షుడు రాజీనామా చేయక తప్పలేదు. నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ తో సహా పలువురు అగ్రశ్రేణి రాజకీయనాయకుల నివాసాలపై నిరసనకారులు దాడి చేయడంతో పాటు-, పార్లమెంటును ధ్వంసం చేయడంతో ప్రధాని ఓలి రాజీనామా చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. సోషల్ మీడియాపై నిషేధం, ప్రభుత్వం పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో ప్రజల ఆగ్రహానికి విద్యార్థుల నిరసనలు అద్దం పడుతున్నాయి. భద్రతా దళాలు, పోలీసులను మోహరించినా, కర్ఫ్యూ విధించినా, ప్రజాగ్రహం ముందు పనిచేయలేదు. ప్రజలు కీలకప్రాంతాలలో గుమికూడి నిరసనలు తెలిపారు. సోషల్ మీడియాలపై నిషేధాన్ని ఎత్తివేసినట్లు- ప్రకటించినా అల్లర్లు ఆగలేదు. సోమవారం నిరసనకారులపై పోలీసు కాల్పుల్లో 19 మంది చనిపోవడంతో ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, వేలాది మందిగా ఆయన కార్యాలయంలోకి దూసుకు వచ్చిన కొద్ది సేపటికి ఓలి రాజీనామా చేసినట్లు- అధికారులు ప్రకటించారు. నేపాల్ లో అసాధారణ పరిస్థితులు నెలకొన్ననేపథ్యంలో తాను రాజీనామా చేస్తున్నట్లు- అధ్యక్షుడికి పంపిన లేఖలో ఓలి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధమైన,రాజకీయ పరిష్కారం సాధించేలా మార్గం సుగమం చేసేందుకే తాను పదవినుంచి తప్పుకుంటు-న్నట్లు- ఆయన తెలిపారు.భద్రతా పరిస్థితుల దృష్ట్యా ఖాఠ్మండూ లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అన్ని విమానసేవలను నిలిపివేశారు. ఒలి రాజీనామాకు కొన్నిగంటలముందు నిరసనకారులు బాల్కోట్ లోని ఓ నాయకుడి ప్రైవేటు- ఇంటికి నిప్పు పెట్టారు. మాజీ ప్రధాని పుష్పకుమార్ దహల్, కమ్యునికేషన్ శాఖ మంత్రి పృధ్వీ సుబ్బ గురుంగ్, మాజీ హోం మంత్రి రమేష్ లేఖక్ తో సహా పలువురి ఇళ్లపైన కూడా దాడి చేశారు. ఖట్మండులోని కలంకి, కాలిమతి, తహచల్, బనేశ్వర్ , లలిత్పూర్ జిల్లాలోని చ్యసల్, చాపగౌ, థెగో వంటి ప్రాంతాల లోనూ భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఖట్మండు లోని బుదానీలకంఠ లో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్ బా ఇంటిపైనా దాడిచేసి, ధ్వంసం చేశారు. కొంత కాలంగా ప్రభుత్వంలో అవినీతికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న జనరల్ జెడ్ గ్రూప్ ఈ మధ్య సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో తన దాడిని పెంచింది. దీంతో ఆగ్రహించిన ప్రభుత్వ పెద్దలు వాటిని నిషేధించడంతో ప్రజాగ్రహం వెల్లువెత్తింది. ప్రధాని రాజీనామా చేసిన నేపథ్యంలో నిరసనలు విరమించి చర్చలకు రావాలని, నేపాల్ సైన్యం, ఇతర భద్రతా ఏజెన్సీల చీఫ్ లు విజ్ఞప్తి చేశారు. ప్రధాని ఓలి, నేపాల్ అధ్యక్షుడు కూడా రాజీనామా చేయడంతో ఆందోళన కారులు ఆస్తులు, ప్రాణ నష్టం కలిగించవద్దని, తమ నిరనలు విరమించి, కాస్త సంయమనం పాటించాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించు కుందామని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనలపై నేపాల్ ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్దేల్, నేపాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏక్ నారాయణ్ ఆర్యల్, హోం కార్యదర్శి గోకర్ణ దవాడి, సాయుధ పోలీసు దళం చీఫ్ రాజి ఆర్యల్, ఇన్ స్పెక్టర్ జనరల్ చంద్ర కుబేర్ ఖాపుంగ్, జాతీయ భద్రతా విభాగం చీఫ్ హుత్రాజ్ థాపా ఉన్నారు.


# ఉపరాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్

### తొలి ఓటు వేసిన ప్రధాని మోడీ

### వీల్‌ఛైర్‌లో వచ్చి ఓటేసిన మాజీప్రధాని దేవేగౌడ

న్యూఢిల్లీ,సెప్టెంబర్9: నూతన ఉప రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ ఉదయం ప్రారంభమైంది. మంగళవారం ఉదయం 10 గంటలకు పార్లమెంటు నూతన భవనంలోని వసుధ ఎఫ్ 101లో సందడిగా

ప్రారంభమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేశారు. ఆ వెంటనే ఆయన వరద బాధత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌కు బయలుదేరారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఓటేశారు. పార్లమెంటు ఉభయ సభల ఎంపీలు తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ క్యూలో నిలబడి ఓటు వేయడం అందర్నీ ఆకట్టుకుంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు జైరామ్ రమేష్, శశిథరూర్ తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ వీల్‌చైర్‌పై పార్లమెంటుకు వచ్చి ఓటు వేశారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, అర్జున్ రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజు, చిరాగ్ పాశ్వాన్, కిషన్ రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాజ్యసభ డిప్యూటీ- చైర్‌పర్సన్ హరివంశ్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్, ఎస్పీ నేత రామ్‌గోపాల్ యాదవ్ తదితర ప్రముఖులు ఓటు- హక్కును వినియోగించుకున్నారు. వివిధ కారణాల రీత్యా ఓటింగ్‌ను బాయ్‌కాట్ చేస్తున్నట్టు భారత్ రాష్ట్ర సమితి, బిజూ జనతాదళ్ , శిరోమణి అకాలీదళ్ ప్రకటించాయి. బీఆర్ఎస్‌కు నలుగురు రాజ్యసభ ఎంపీలు, బీజేడీకి ఏడుగురు రాజ్యసభ ఎంపీలు, శిరోమణి అకాలీదళ్‌కు ఒక ఎంపీ ఉన్నారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఈ ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఈ పదవి కోసం ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిలు పోటీ-పడుతున్నారు. పార్లమెంట్ ఉభయసభలకు ప్రాతినిధ్యం వహించే మొత్తం సభ్యుల సంఖ్య 788 అయినప్పటికీ ఏడు స్థానాలు ఖాళీ కావడం వల్ల ప్రస్తుతం 781 మందే ఉన్నారు. ఎన్డీయేకి 425 మంది సభ్యుల బలం ఉంది. వైకాపా, ఇతర పార్టీల మద్దతు కలిపితే ఆ సంఖ్య 438కి మించే అవకాశం కనిపిస్తోంది. ప్రతిపక్ష కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 314 మంది ఎంపీల మద్దతు ఉంది. ఈ సంఖ్య పెద్దగా మారే సూచనలు లేవు. ఎన్డీయే అభ్యర్థి గెలుపు లాంఛనమని తెలిసినా ప్రతిపక్షాలు ఈ ఎన్నికలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని రంగంలోకి దించాయి. రాజ్యాంగం, ప్రజాస్వామ్య రక్షణ కోసం పార్టీలకు అతీతంగా




ఆయనకు ఓటేయాలని విస్తృత ప్రచారం చేశాయి. ఎన్డీయే అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ హడావుడి లేకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్లారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో రహస్య ఓటింగ్ విధానాన్ని అనుసరిస్తారు. రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో కూడుకున్న ఎలక్టోరల్ కాలేజీలో ఎంపీలు తమకు నచ్చిన వారికి ఓటు- వేసే వెసులుబాటు- ఉంటుంది. పార్టీలకు అతీతంగా ఎంపీలు ఓటు వినియోగించుకోవాలని విపక్ష అభ్యర్థి ప్రచారం చేయడంతో ఉప రాష్ట్రపతి ఎన్నికపై కాస్త ఉత్కంఠ నెలకొన్న సంగతి తెలిసిందే.

# బైక్‌ను ఢీకొన్న లారీ

### దంపతులు అక్కడిక్కడే మృతి

ఖమ్మం,సెప్టెంబర్9: ఖమ్మం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో దంపతులు దుర్మరణం చెందారు. ఎర్రుపాలెం మండలంలోని తక్కెళ్లపాడు గ్రామ సమీపంలో లారీ ఢీకొని బైక్ పై వెళుతున్న భార్యాభర్తలు మృతి చెందారు. ఈసంఘటన మంగళవారం చోటు-చేసుకుంది. మృతులు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గని ఆత్కూర్ గ్రామానికి చెందిన దామినేని శ్రీనివాసరావు (54), దామినేని రజిని కుమారి(50)గా గుర్తించారు. వీరు తక్కెళ్లపాడు నుండి బైక్ మీద ములుగుమాడు వైపు వెళ్లే క్రమంలో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో భార్యాభర్తలు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మృతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

# 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

హైదరాబాద్,సెప్టెంబర్ 9: ఈ నెల 17వ తేదీన నిర్వహించే తెలంగాణా ప్రజాపాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు- చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లపై మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, డీజీపీ డా. జితేందర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సి.ఎస్. రామకృష్ణారావు మాట్లాడుతూ, ఈనెల 17 తేదీన ఉదయం గన్‌పార్క్ లోని అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో జరిగే ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొంటారని వివరించారు. గన్÷-పార్క్ వద్ద జరిగే కార్యక్రమానికి జీ.హెచ్.ఎం.సి కమీషనర్ నోడల్ అధికారిగా ఉంటారని, గన్÷-పార్క్ కు ఫ్లోరల్ డెకరేషన్ తో పాటు-, షామియానా తదితర ఏర్పాట్లు- చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని అని ప్రధాన కార్యాలయాలు, విగ్రహాలు, పర్యాటక ప్రదేశాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అన్నారు. పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే సమావేశానికి తగు ఏర్పాట్లను చేపట్టాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా జరిగేలా చూడాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు- తగు తాగునీరు, శానిటేషన్ ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు- చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వీవీఐపీలతో పాటు- ప్రజాప్రతిధులందరికీ ఆహ్వాన పత్రికలను అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ కార్యదర్శి ఇలంబర్తి, ప్రోటోకాల్ శాఖ డైరెక్టర్ శివలింగయ్య, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, ఎస్.పి.డీసీ.ఎల్ ఎండి ముష్రారఫ్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు.

## గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

హైదరాబాద్,సెప్టెంబర్9: గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ పక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.గ్రూప్-1మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక పక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపి-కై-న అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునఃమూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటీషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీ-జీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు- జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యుయేషన్ జరిపించాలని టీ-జీపీఎస్సీని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

### ఈ-కార్ రేస్ కేసులో కీలక

# పరిణామం

వ్యవహారంపై 2024 డిసెంబరు 18న ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా కేటీ-ఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై నమోదైంది. 9 నెలల పాటు- ఈ కేసును విచారించిన ఏసీబీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ కేసులో కేటీ-ఆర్, ఐఏఎస్ అర్విండ్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ రావు, ఎఫ్ఈఓ లను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి కోసం ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చింది.. గవర్నర్ అనుమతి రాగానే ఫార్ములా ఈ కార్ రేసులో నిందితులపై చార్జ్ షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫార్ములా ఈ కార్ ఈ రేస్ నిర్వహణ సంస్థకు హెచ్ఎండీఏ చెల్లింపులు జరిపింది. అయితే ఆర్బీఐ నిబంధనలు ఉల్లంఘించి విదేశీ కంపెనీకి నగదు బదిలీ అయిందని.. దాదాపు రూ.55 కోట్లు- దుర్వినియోగం జరిగినట్లు- ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురిపై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా మాజీ మంత్రి కేటీ-ఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చిన సంగతి తెలిసిందే. అయితే, ఈ కారు కేసులో ఫెమా నిబంధనలు ఉల్లఘించినట్టు- ఈడీ తెలిపింది.

## 34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్ల ఏర్పాటు

### ఆన్‌లైన్‌లో ప్రారంభించిన మంత్రి దామోదర

సంగారెడ్డి,సెప్టెంబర్9: 34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ నుంచి అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ వైద్య ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను మంత్రి దామోదర రాజనర్సింహ ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20 బెడ్స్ కెపాసిటీతో 34 సెంటర్స్ ఏర్పాటు- చేసుకున్నామన్నారు. క్యాన్సర్ నివారణకు నోరి దత్తాత్రేయుడి సేవలు మరువలేనివని.. దత్తాత్రేయుడిని ఆరోగ్య శాఖ సలహాదారుగా నియమించుకున్నట్టు చెప్పారు. రేడియేషన్ సెంటర్స్, మొబైల్ కాన్సర్ సెంటర్ ఏర్పాటు- చేయాలన్నది ప్రభుత్వ సంకల్పమని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రతీ గ్రామంలో మొబైల్ కాన్సర్ సెంటర్స్ పని చేస్తాయని పేర్కొన్నారు. జర్మనీ, జపాన్ వెళ్లే స్థాయిలో నర్సులు ఆలోచన చేయాలని సూచించారు. రాబోయే కాలంలో 70 శాతం క్యాన్సర్ పెరగొచ్చు. ముందస్తు స్క్రీనింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలి. నర్సింగ్ విద్యార్థులకు ఫారెన్ లాంగ్వేజెస్ లో ట్రైనింగ్ ఇప్పిస్తాం. జపాన్, జర్మనీ భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలని.. మన దగ్గర ఏడాదికి 3 వేల మందిని నర్సు లను తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు.

## గచ్చిబౌలిలో 600 గజాల కబ్జా స్థలం స్వాధీనం

### హైడ్రా ఆపరేషన్‌లో పార్క్ స్థలానికి రక్షణ

హైదరాబాద్,సెప్టెంబర్ 9:హైడ్రా ఏర్పాటైన నుంచి హైదరాబాద్ లో ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తోంది. కబ్జాకు గురైన కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి రక్షిస్తోంది. గచ్చిబౌలిలో రూ.11 కోట్ల విలువైన 600 గజాల స్థలాన్ని కబ్జాదారుల నుంచి సెప్టెంబర్ 9న కాపాడినట్లు- హైడ్రా ప్రకటించింది. తెలంగాణ సెక్రటేరియట్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ-కి చెందిన 24 ఎకరాల లే అవుట్‌లో పార్కుల కోసం కేటాయించిన స్థలాన్ని అక్రమంగా అమ్మారని హైడ్రాకు ఫిర్యాదు వచ్చింది. ఫిర్యాదుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా ఆక్రమణలను తొలగించి పార్కు స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు- చేసింది. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు- చేసి పార్కు స్థలాలుగా గుర్తించింది. అక్రమంగా అమ్మకాలు, కొనుగోళ్లు జరిపిన వారిపై విచారణ మొదలు పెట్టింది. ఎవరు అమ్మారు, ఎవరు కొనుగోలు చేశారనే దానిపై దానిపై దర్యాప్తు చేస్తోంది. ఇంకా ఎన్ని స్థలాలు అక్రమంగా అమ్మినారో గుర్తించి కేసులు నమోదు చేయనుంది హైడ్రా. ఇటీ-వలే ఆగస్టు 25న జూబ్లీహిల్స్ లో వంద కోట్ల విలువ చేసే భూమిని హైడ్రా కాపాడింది. జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ-కి ప్రజావసరాల కోసం ఉద్దేశించిన భూమి 20 ఏళ్లుగా కబ్జాకు గురైందని ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపిన హైడ్రా అక్రమ నిర్మాణాలను తొలగించింది. మొత్తం వంద కోట్ల రూపాయల విలువైన 2 వేల గజాల స్థలాన్ని కాపాడారు హైడ్రా అధికారులు.

# ప్రపంచ పీడిత ప్రజల విముక్తి కి మార్క్సిజం - లెనినిజం మావో ఆలోచ విధానమే మార్గం

### మావో 49వ. వర్ధంతి సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ.జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్.

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రపంచ పీడిత ప్రజల విముక్తి కి మార్క్సిజం- లెనినిజం మావో ఆలోచన విధానమే మార్గమని,అందుకు1949 లో మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ మావో జెడాంగ్ నాయకత్వం లో కమ్యూనిస్టు పార్టీ లిలాంగ్ మార్చ్ ఎర్ర సైన్యంలి సుదీర్ఘ కాలం విరోచితంగా పోరాడి,లక్షలాది మంది అమరులయినప్పటికి, హిమాలయల కంటే ఎంతో విలువైన త్యాగాలు చేసిన ఫలితంగా చైనాలో నూతన ప్రజాస్వామిక విప్లవం ను సాధించిన ఘన చరిత్ర కామ్రేడ్ మావో ది అని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ.జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్లి అన్నారు.

గోగావరిఖని. ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో మంగళవారం లికామ్రేడ్ మావో 49 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి రెండు నిముషాలు మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు.



ఈ సందర్భంగా ఈ నరేష్ మాట్లాడుతూ,కామ్రేడ్ మావో అనుసరించిన పోరాట పంథా,ఆలోచన,మార్క్సిస్టు దృక్పథం చైనా ప్రజల భవిష్యత్ ను మార్చివేసిందని,తరతరాల దోపిడీ, పీడనల నుంచి జపాన్ సామ్రాజ్యవాద దురాక్రమణ నుంచి చైనా ప్రజలను విముక్తి చేసి చైనాను జన చైనగా,విముక్తి చైనాగా మార్చిన విప్లవ కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ మావో అని కొనియాడారు.

మావో పోరాట స్ఫూర్తి,ఆలోచన విధానం వెలుగులో నేడు దేశంలో బీ జే పీ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా,రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను ముఖ్యంగా, మత విద్వేష రాజకీయాలను,ప్రజల మధ్యన విభజన రేఖను,ప్రజలపై, ప్రజాస్వామిక వాదుల పట్ల అనుసరిస్తున్న తప్పుడు ధోరణులను,సామ్రాజ్యవాద, బడా కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే దోపిడీ విధానాలను ఎండగడుతూ పోరు సాగించాల్సిన అవసరం ఉన్నదని చెపుతూ,తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ప్రధానమైన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని ప్రభుత్వ హామీల అమలుకు మావో అందించిన పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఐ కృష్ణ,ఈ రామకృష్ణ,ఎం దుర్గయ్య, ఎం కొమరయ్య, ఎడ్ల రవికుమార్, కే ధర్మేందర్, ఎన్ రాజేందర్,ప్రభాకర్, గడ్డి రాజు, కే ఎల్లయ్య,కంపెల్లి మల్లేశం, సంతోష్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు విశ్వభారతి విద్యార్థులు ఎంపిక.







రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి విద్యార్థులకు మాత్రమే సంబంధించిన కళా ఉత్సవ్ ప్రోగ్రాంలో మంగళవారం విశ్వభారతి విద్యార్థులు స్టేట్ లెవల్ కు ఎంపికయ్యారు.

రాష్ట్ర ప్రభుత్వం చే నిర్వహించబడుతున్న కళా ఉత్సవం ప్రోగ్రాం మొదటి దశలో మండల స్థాయి పోటీలు సెప్టెంబర్ 6వ తేదీ న రామగుండం మండల విద్యాశాఖ అధికారి జింక మల్లేష్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో జరిగింది. అందులో విజయం సాధించిన విద్యార్థులకు మంగళవారం జిల్లాస్థాయిలో జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి మాధవి మేడం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలో జిల్లాలోని ప్రతి మండలం నుంచి పలు అంశాల మీద పోటి జరిగింది, ఇందులో విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నుండి 2 విభాగాల నుండి ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

1. సోలో క్లాసికల్ డాన్స్ విభాగం నుండి బి. నక్షత్ర (నైన్త్ క్లాస్) మరియు
2. సోలో ఇన్స్ట్రుమెంటల్ విభాగం నుండి వి. జస్టిన్ రాజ్ (నైన్త్ క్లాస్) సెలెక్ట్ కావడం జరిగింది ఈ రిజల్ట్స్ ను స్వయంగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి మాధవి మేడం గారు ప్రకటించారు...

రాష్ట్ర స్థాయి పోటీలు అక్టోబర్ నెలలో ఉంటాయని ఆ పోటీలకు ఇంకా ఎక్కువ ప్రాక్టీస్ చేయాలని డిఇఓ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అదేవిధంగా డిస్టిక్ లెవెల్ లో పార్టిసిపేట్ చేసి విజయం సాధించి స్టేట్ లెవల్ కు ఎంపిక కాబడిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్,పాఠశాల హెడ్మాస్టర్ బంధారపు తిరుపతి గౌడ్, నోయల్ జోసఫ్,ప్రవీణ్ కుమార్,సునీత,వినయ్ కుమార్ లు అభినందించారు.

# ఏ ఐ బోధనతో విద్యార్థులకు ప్రయోజనం.

### మండల విద్యాధికారి కాలేరు యాదగిరి

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 9/అక్షరం న్యూస్ :**

-ఏ ఐ బోధనతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. మంగళవారం నిర్వహించిన తాళ్ళపూసపల్లి స్కూల్ కాంప్లెక్ సమావేశంలో కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు ఏఐపై అవగాహన కల్పించారు. సమావేశాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఏ ఐ ద్వారా విద్యా బోధన చేయడం ద్వారా విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాల్లో విప్లవాత్మక మైన మార్పులు వస్తాయని అన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు ఉపాధ్యాయ చేతిలో ఉందని అన్నారు.ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దాలని ఎంఈఓ కాలేరు యాదగిరి అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి గోపాల శ్రీధర్ మాట్లాడుతూ చదువులో కేసముద్రం మండలాన్ని జిల్లాలో అగ్రగామిగా నిలుపుటకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు సమాజంలో చక్కని గుర్తింపు లభిస్తుందని గోపాల శ్రీధర్ పేర్కొన్నారు. రిసోర్స్ పర్సన్ ఎన్నం భాస్కర్ మాట్లాడుతూ ఏ ఐ బోధనతో విద్యార్థులు ఆకర్షితులై చదువుపై మరింత మక్కువ చూపే అవకాశం ఉందని అన్నారు.ఈ సందర్భంగా ఆర్పీ ఎన్నం భాస్కర్ ఉపాధ్యాయు లకు ఏ ఐ టూల్స్ అయిన జి కంప్రెస్, ఏ ఐ ఎక్సెల్, తెలంగాణ కోడ్ మిత్ర, ఎడ్యు యాక్టివ్ తదితర యాప్ లను ఉపయోగించి విద్యార్థులకు ఏవిధంగా బోధించాలో వివరించారు. ఏ ఐ టూల్స్ఉపయోగించి విద్యార్థులను బోధనవైపు ఆకర్షితులు చేయవచ్చని, డ్రాప్ ఔట్స్ తగ్గించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో సీఆర్పీ నేరెళ్ల పద్మతో పాటు



వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వట్నాల సత్యనారాయణ,నాగనబోయిన వెంకటేశ్వర్లు,బాణాల ప్రమీల,ఓమ సంతోష్, గట్టు కోటేశ్వర్, షేక్ రఫీ పాషా, రామారావు,శ్రీధర్ స్వామి,ఏ.కరుణ,సువర్ణ, సరిత , శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## డిపార్ట్మెంటల్ స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎస్వోటుజిఎం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 09 అక్షరం న్యూస్:**

రామగుండం -3 , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు వాలీబాల్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను రామగుండం-3 ఏరియా ఎస్వోటుజిఎం యం. రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్, కంపెనీ, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, తోపాటు ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




## మానేరు నది ప్రాంతాలకు ప్రజలు వెళ్లకూడదు

### ఎస్సై ది కొండ రమేష్

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 09(అక్షరం న్యూస్)**

మానేరు డ్యాం గేట్లు తెరుస్తున్నందున మండల మానేరు నది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, జాగ్రత్తలు పాటించాలి" పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ఈ సందర్భంగా గుంపుల ఇందుర్తి రూప్ నారాయణపేట పోత్కాపల్లికనగర్తి మడక గుండ్లపల్లి కేశవపూర్ లోతట్టు ప్రాంతాలలో మానేరు పరివాహక ప్రాంతాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మంగళవారం నాలుగు గంటల సమయంలో లోయర్ మానేరు డ్యాం కరీంనగర్ గేట్లు తెరవడంతో నీటి ప్రవాహం ఎక్కువ రావడం జరుగుతుందని అందుకోసం ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున ప్రజలు మరియు రైతులు పశువుల కాపర్లు మానేరు పరివాహక ప్రాంతాలకు వెళ్ళకూడదని అన్నారు ఏదైనా అవసరం ఉంటే తగిన జాగ్రత్తలు తీసుకొని వెళ్లాలని తెలియజేశారు



## 19న గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 9 అక్షరం న్యూస్:**



ఈ నెల 19న గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నామని అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ కార్యాలయం వారి ఆదేశాల మేరకు అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల లోని అడ్రియాల లాంగ్ వాల్ గనిలో విధులు నిర్వహిస్తు 2025 సంవత్సరంలో జనవరి మాసం నుండి ఆగస్టు మాసం వరకు 80 మస్టర్ల కంటే తక్కువ హాజరు నమోదు చేసిన ఉద్యోగులకు సెంటినరీ కాలనీలోని సి.ఎస్.సి.ఓ.ఏ. క్లబ్ నందు ఈ నెల 19న ఉదయం 9 గంటల నుండి గైర్హాజరు కౌన్సిలింగ్ నిర్వహించబడునని తెలిపారు. కావున సదరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో గైర్హాజరుకు సంబంధించిన ధ్రువపత్రాలను వెంట తీసుకొని, ఈ కౌన్సిలింగ్ కు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. సంబంధిత గనుల సంక్షేమాధికారులు గైర్హాజరు ఉద్యోగులకు తెలియజేసి, వారి కుటుంబ సభ్యులతో సహా హాజరయ్యే విధంగా చూడాలని సూచించారు.

## నిరుపేద యువకుడికి ప్రభుత్వ ఉపాధ్యాయుడు చేయూత

**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 9 అక్షరం న్యూస్:**



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో పంప్ ఆపరేటర్ గా పనిచేస్తున్న మెట్టు లక్ష్మణ్ కు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జిన్న సతీష్ రెడ్డి తన తండ్రి అయిన సర్గీలు జిన్న మోహన్ రెడ్డి ట్రస్ట్ తరపున రూ 5 వేలు ఆర్థిక సహాయంగా అందజేసి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు ఇంకా ఎవరైనా దాతలు ఉంటే లక్ష్మణ్ కు అడ్డంగా నిలవాలని కోరారు సతీష్ రెడ్డి మండలంలో వివిధ కార్యక్రమాలకు మరియు బీద కుటుంబాలకు తనకు తోచిన సహాయాన్ని అందించాడని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు

## స్టేషన్ హై స్కూల్ కు ఆంఫీల్ ఫైర్ స్పీకర్ బహుకరణ.



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 9/అక్షరం న్యూస్ :**

-కేసముద్రం పట్టణ కేంద్రంలోని హై స్కూల్ కు ఆంఫీల్ ఫైర్ స్పీకర్ ను మంగళవారం నాడు బొట్టు రమేష్ అందజేశారు.ఈ సందర్భంగా బొట్టు రమేష్ మాట్లాడుతూ ఇది విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉంటుందని, ముఖ్యంగా పాఠశాల కార్యక్రమాలు,సమావేశాలు, ప్రదర్శనలు,ఇతర కార్యక్రమాలలో ఉపయోగపడుతుందని అన్నారు.ఇది పాఠశాల అభివృద్ధికి ఎంతో సహాయపడుతుందని తెలిపారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ కలిసి ఆంఫీల్ ఫైర్ స్పీకర్ ను బహుకరించినందుకు బొట్టు రమేష్ ను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి రాజు, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న ఎన్టిపిసిలో రేవా కార్యవర్గ సమావేశం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఈ నెల 12న ఎన్టిపిసి రిటైర్డ్ కార్మికుల సంక్షేమ సంఘం (రేవా) సమావేశం జరుగుతుందని అధ్యక్షుడు ఏ. రాంకిష్, ప్రధాన కార్యదర్శి సట్టు ముత్యాలు, సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ దుర్గం నరసయ్య, ఉపాధ్యక్షుడు మంగళంపల్లి రామ్ నారాయణ తెలిపారు. ఉదయం 11 గంటలకు రేవా కార్యాలయం, క్వార్టర్ నం. బి-7/33 వద్ద ఈ సమావేశం నిర్వహించబడనుంది. హయ్యర్ పెన్షన్ కోసం దరఖాస్తు చేయని సభ్యులు అధిక సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయాలని వారు కోరారు. అలాగే కార్యవర్గ సభ్యులు కూడా తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు.

## సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు మండలం,అక్షరం న్యూస్/ సెప్టెంబర్ 9**

బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక టౌన్ లో సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సారపాక లో సేవాలాల్ సేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల అధ్యక్షుడు గుగులోత్ రాంబాబు నాయక్ జెండా ఆవిష్కరణ చేసిన తర్వాత ,ఈ విధంగామాట్లాడుతూ సేవాలాల్ సేన ఆవిర్భవించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలోకి విజయవంతంగా అడుగుపెడుతున్న శుభ సందర్భంగా లంబాడా బిడ్డలకు శుభాకాంక్షలు తెలియ చేశారు. ఇదేవిధంగా మన బంజారా సమాజంపై కొంతమంది చేస్తున్న అసత్య ఆరోపణల మీద ఖండించడం, మన లంబాడి జాతిపై, లంబాడ బిడ్డల కు న్యాయం చేయడానికి, ఎప్పటికీ రాజి లేని పోరాటం చేస్తూనే ఉంటాము అని, సేవలాల్ సేన ఎప్పటికీ ముందు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు,

ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపాక ఉపాధ్యక్షులు అజ్మీరా వెంకన్న నాయక్, భూర్గంపాడు మండల అధ్యక్షులు గుగులోతు రాంబాబు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సురేష్ నాయక్, మండల యూత్ ప్రెసిడెంట్ తేజావత్ ప్రేమ్ కుమార్ నాయక్, సారపాక టౌన్ అధ్యక్షుడు అంగోత్ రఘునాయక్, టౌన్ ఉపాధ్యక్షులు గుగులోత్ శంకర్ నాయక్ ,సారాపాక టౌన్ యూత్ అధ్యక్షులు భూక్య వినోద్ నాయక్ ,సారాపాక టౌన్ యూత్ఉపాధ్యక్షులు గుగులోత్ గణేష్, టౌన్ ప్రధాన కార్యదర్శి బాదావత్ నాగరాజు నాయక్ , ప్రచార కార్యదర్శి హరిలాల్ నాయక్ యూత్ భూక్యా కిషోర్ నాయక్ , బూర్గంపాడు మండలం సలహాదారులు అంగోత్ కిషన్ నాయక్ , మరియు భూక్యా రాజు , గుగులోత్ భీమా, జరుపుల బద్రు, భూక్య చిరంజీవి,భూక్య బాలకృష్ణ,భూక్య హతిరం, భానుత్ శ్రీను, భూక్యా బిక్షం, అంగోతు హేమల, బానోతు సక్రు,, శేఖర్ తదితరులు పాల్గొన్నారు .



# ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





### రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా మధిర
### ఎర్రుపాలెం మండలంలో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన
### కార్యక్రమాల్లో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం, సెప్టెంబర్ 09 (అక్షరం న్యూస్)**

గ్రామీణ మౌలిక వసతులు అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోనీ ఎరుపాలెం మండలంలో పలు గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్లు, అంగన్వాడి భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. మధిర నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ రాబోయే 50 సంవత్సరాలకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకునే దిశగా నియోజకవర్గంలో ప్రణాళికా ప్రకారం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మధిరను తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు. శాశ్వత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామానికి ఆధునిక మౌలిక వస్తువులను పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టుగానే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజల అవసరాలు, కోరికలను దృష్టిలో పెట్టుకొని వివిధ ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ఒక కొత్త దిశలో పరుగులు పెడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో 45 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, పెద్ద గోపవరం గ్రామంలో 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, పెద్ద గోపవరం గ్రామం ఎస్సీ కాలనీలో 85 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, బుచ్చిరెడ్డి పాలెం గ్రామం ఎస్సీ కాలనీలో 40 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, బనిగండ్లపాడు గ్రామం ఎస్సీ కాలనీలో కోటి 75 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, అయ్యవారిగూడెం ఎస్సీ కాలనీలో 55 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, భీమవరం గ్రామంలో 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.

**గ్రామ గ్రామాన ఘన స్వాగతం**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించారు, వందలకోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో భారీగా జనం తరలివచ్చారు. డబ్బు చప్పుళ్ళు, మంగళ హారతులతో డిప్యూటీ



సీఎంకు స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో డిప్యూటీ సీఎం పై ప్రేమతో పూల వర్షం కురిపించారు. కార్లు వెళ్లేందుకు ఏ మాత్రం అవకాశం లేకపోవడం తో ప్రత్యేకంగా ట్రాక్టర్ పై వెళ్లి ఎర్రుపాలెం మండలం లోని మాముసూరు గ్రామ పరిధిలోని
వినీద్రమ్మ చెరువు ను డెప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ పరిశీలించారు.

**మధిర నియోజకవర్గం అభివృద్ధి పనుల పై డిప్యూటీ సీఎం సమీక్ష**

మంగళవారం మధ్యాహ్నం బనిగండ్లపాడు లో భోజన విరామం అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి రెవిన్యూ, ఫారెస్ట్, పంచాయతీరాజ్, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, పర్యాటకశాఖ అధికారులతో విడివిడిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వాటి పూర్తికి అధికారులు చేపట్టాల్సిన చర్యలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సి ఉన్న అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు.

# ప్రణాళికాబద్ధంగా మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
### త్రాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ లైన్లు, సౌకర్యాల కల్పన
### ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తెల్దారుపల్లి, మద్దులపల్లి లో పర్యటించి రోడ్డు పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం, సెప్టెంబర్ 09 (అక్షరం న్యూస్)**

ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ప్రాంతం, కొత్తగా ఏర్పడ్డ మునిసిపాలిటీ ఏదులాపురం అభివృద్ధి కి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఏదులాపురం మునిసిపాలిటీ తెల్దారుపల్లి, మద్దులపల్లి లలో మంత్రి పర్యటించారు. మంత్రి పర్యటన లో తెల్దారుపల్లి ముత్యాలమ్మ గుడి నుండి ధోభీఘాట్ వరకు ఎన్ఎస్పీ కెనాల్ మీదుగా రూ. 1.54 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్ పనులకు శంఖుస్థాపన, మద్దులపల్లి ఆర్ అండ్ బి రోడ్ నుండి లుంబినివనం వరకు రూ. 69 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెల్దారుపల్లి ప్రాంతానికి ప్రజా ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లోనే రూ. 12.35 కోట్లు మంజూరు చేసినట్లు, వీటితో కొన్ని పనులు పూర్తి కాగా, కొన్ని శంఖుస్థాపన, కొన్ని టెండర్ దశలో ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా మద్దులపల్లి ప్రాంతానికి బీటీ రోడ్లు, అంతర్గత సిసి రోడ్లు నిర్మించుకున్నామన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో ప్రతి ప్రాంతంలో రోడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయిన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని అన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన రేషన్ కార్డు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. కొత్త రేషన్ కార్డులతో పాటు, రేషన్ కార్డుల్లో సభ్యుల చేర్పులు చేశామన్నారు. పేదలకు అండగా ఉండే మన ప్రభుత్వం మొదటి విడతగా రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు.



నియోజకకగానికి 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు, త్వరలో రెండో విడత ఇస్తామని అన్నారు. ఎవ్వరూ ఆందోళన చెందవద్దని, విడతల వారిగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని మంత్రి అన్నారు. మంత్రి పర్యటన లో తెల్దారుపల్లి లో అర్హులైన 24 మందికి ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ చేశారు. మద్దులపల్లి లో 22 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ హరినాథ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ప్రభుత్వ పాలన

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
### కాటమయ్య రక్షక కిట్లను గీత కార్మికులు వినియోగించాలి
### అర్హులందరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు



**ఖమ్మం, సెప్టెంబర్ 09 (అక్షరం న్యూస్)**

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గంలో మంత్రి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. నర్సింహులగూడెం గ్రామంలో కిష్టాపురం నుండి నర్సింహులగూడెం వరకు రూ. 1.33 కోట్ల రూపాయలతో చేపట్టనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు, కిష్టాపురం నుండి పోచారం వరకు రూ. 1.61 కోట్ల రూపాయలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, కిష్టాపురం నుంచి ముత్యాలగూడెం వరకు రూ. 2.40 కోట్ల రూపాయలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. జుజ్జులరావుపేట గ్రామంలో రూ. 88 లక్షలతో జుజ్జులరావుపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి మల్లాయిగూడెం పిఆర్ రోడ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కిష్టాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న మామిడి నాగమ్మ ఇందిరమ్మ ఇంటిని మంత్రి పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఇసుక ఇస్తున్నారా, మొదటి విడత లక్ష రూపాయలు జమ అయ్యాయా అని లబ్దిదారుని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం పూర్తయి క్రమంలో విడతల వారిగా 5 లక్షలు ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. కూసుమంచి జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. కూసుమంచి తహశీల్దార్ కార్యాలయంలో శాండ్ బజార్ ను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఇసుక అందించాలని సదుద్దేశంతో ఒక టన్ను గోదావరి ఇసుకను రూ. 1100 కే అందించనున్నట్లు మంత్రి తెలిపారు. స్థానికులకు ఇతర అవసరాలకు టన్ను ఇసుక రూ. 1300కి విక్రయించడం జరుగుతుందని అన్నారు. ఎక్కడా తప్పులు జరగకుండా అధికారులు పనిచేయాలని, చిన్న తప్పు జరిగిన ఉపేక్షించేది లేదని మంత్రి అన్నారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేలకొండపల్లి మండలంలో 42, ఖమ్మం రూరల్ మండలంలో 82 మొత్తం 124 మంది లబ్ధిదారులకు కాటమయ్య రక్ష కిట్లు పంపిణీ, కూసుమంచి మండలానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ, పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 20 మంది క్రైస్తవ మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయిన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఎనిమిది లక్షల పందొమ్మిది వేల కోట్ల అప్పు రాష్ట్రంపై మోపిందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని అన్నారు. రైతులకు మద్దతుగా 21 వేల కోట్లతో 2 లక్షల వరకు పంట రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన రేషన్ కార్డు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించి 7 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. కొత్త రేషన్ కార్డులతో పాటు, రేషన్ కార్డుల్లో సభ్యుల చేర్పులు చేశామన్నారు. పేదలకు అండగా ఉండే మన ప్రభుత్వం మొదటి విడతగా రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. నియోజకకగానికి 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు, త్వరలో రెండో విడత ఇస్తామని అన్నారు. విడతల వారిగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని మంత్రి అన్నారు. పేదవారికి కష్టం కలగకుండా ఈ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకుంటూ, పేదవాడికి ఇచ్చిన ప్రతి మాటను ప్రభుత్వం నెరవేర్చుతుందని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్ అండ్ బి ఇఇ పవార్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, మండల వ్యవసాయ అధికారిణి వాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు.

# పాలేరు నియోజకవర్గ చిన్నారులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత షూస్ పంపిణీ

**ఖమ్మం, సెప్టెంబర్ 09 (అక్షరం న్యూస్)**

పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు ఉచితంగా షూస్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది. మంగళవారం కూసుమంచి మండలం నరసింహులగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా 1 నుంచి 5వ తరగతి చదువుతున్న బాలబాలికలకు షూస్ అందజేశారు. మిగిలిన ప్రాంతాల్లో ఆయా ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ నిర్వహించారు. కూసుమంచి మండలంలోని 62 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ చేశారు. కొత్త షూస్ అందుకున్న చిన్నారులు ఆనందంతో కళకళలాడారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎల్లప్పుడూ పేదల అంటే మక్కువ చూపే నాయకుడు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ ట్రస్ట్ తీసుకుంటున్న ఈ తరహా చర్యలు చిన్నారుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయి. ఒక చిన్న అవసరాన్ని తీర్చడం ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచడం మంత్రి ప్రత్యేకత తల్లిదండ్రులకు వ్యయ భారాన్ని తగ్గించడంలో, చిన్నారులకు సౌకర్యం కల్పించడంలో పెద్ద సహాయం. ఇలాంటి సేవా చర్యలు మరిన్ని జరగాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.



# ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు అందుకున్న అబ్బు కేశవ రెడ్డి

-అభినందలు తెలిపిన లయన్స్ క్లబ్ సభ్యులు



**రామగిరి(పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 09 అక్షరం న్యూస్:**
పెద్దపల్లి జిల్లా కల్వచర్ల గ్రామ పరిధిలోని ప్రగతి విద్యాసంస్థల కరస్పాండెంట్, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటర్ కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశిష్టమైన సేవలకు గుర్తింపుగా ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ శ్రీమతి కోయ హర్ష , డీఈవో మాధవి స్వయంగా అబ్బు కేశవరెడ్డి కి అందజేశారు. విద్యారంగ అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర వికాసం కోసం ఆయన చేసిన కృషి విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా అబ్బు కేశవరెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు నాకు మాత్రమే కాకుండా ప్రగతి విద్యాసంస్థల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,తల్లిదండ్రులందరికీ దక్కిన గౌరవం. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో మరింత కృషి చేస్తాను అని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ అవార్డు అందుకున్న సందర్భంగా అబ్బు కేశవరెడ్డి ని అభినందించారు.


# ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ

... పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 09 అక్షరం న్యూస్**
ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య అన్నారు. మంగళవారం పెద్దపల్లి ఆర్డిఓ బి. గంగయ్య తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లిపెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మాట్లాడుతూ,లి సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు. సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని .తెలిపారు. విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేదాజ్ఞలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకులు కాళోజి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిసెంట్‌లో ఎస్జీఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 10 అక్షరం న్యూస్**
పెద్దపల్లి సుభాష్ నగర్ క్రిసెంట్ పాఠశాలలో మంగళవారం ఎస్జీఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలను డిఈఓ మాధవి, సిఐ ప్రవీణ్ కుమార్, క్రిసెంట్ స్కూల్స్ చైర్మన్ అయాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలతో గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగవచ్చని, ఆర్చరీ విభాగానికి చెందిన చికితను ఉదహరించారు. డిఈఓ మాధవి మాట్లాడుతూ జీవితంలో చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యపాత్ర వహిస్తాయని వివరించారు. క్రీడలు విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేందర్, క్రిసెంట్ హై స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జమీరుద్దీన్, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, డివైఎస్ఓ ఏ. సురేష్, ఎస్జీఎఫ్ సెక్రటరీ కే.లక్ష్మణ్, పిఈటి సంఘం అధ్యక్షులు డాక్టర్. వేల్పుల సురేందర్, పెట టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు శోభ, మండల కన్వీనర్లు శైలజ, కుమారస్వామి, సౌజన్య, క్రిసెంట్ హైస్కూల్స్ పిఈటిలు రాజేందర్, మోహన్, నజీమ్ పాల్గొన్నారు

# చలో ఐటీడీఏ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి...

## జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్వ వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు, అక్షరం న్యూస్/ సెప్టెంబర్ 9**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక సిపిఐ ఆఫీస్ లో సిపిఐ అత్యవసర సమావేశం .పేరాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యులు మొవ్వ వెంకటేశ్వరరావు లద్ద హాజరై వారు మాట్లాడుతూ ఈనెల 12వ తారీకు చలో ఐటిడిఎ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు కల్పించాలి పోడు భూములకు పట్టాలి ఇవ్వాలి పోడు సాగు అమాయక గిరిజనులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి చిన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలి అనే సమస్యల మీద సారపాక నుండి ఐటీడీఎ కార్యాలయం వరకు పాదయాత్ర చేస్తునందున దీన్ని జయప్రదం చేయాలని కోరారు ముఖ్యంగా పోడు భూములు సర్వే చేసి ఇంతవరకు వారికి ఎటువంటి ఆధారాలు ఇవ్వలేదు మరియు రోడ్లు మంచినీళ్లు కరెంటు లేక చీకటిలోనే వీరు జీవనం సాగిస్తున్నారు చదువుతున్న పిల్లలకు కూడా కులం ఆదాయం సర్టిఫికెట్లుఇవ్వడం లేదు అందుకు నిరసనగా 12 వ తారీకు నాడు తలపెట్టిన చలో ఐటీడీఏ కార్యక్రమాన్ని జయప్రదం



చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బాలకృష్ణ శ్రీరాంపురం ఎస్సీ కాలనీ కి చెందిన సోడేచంద్రయ్య చింతల గుంపు కి చెందిన పోడియం సల్మాన్ తదితరులు పాల్గొన్నారు..

# నిడిగొండలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 09:**
మండలంలోని నిడిగొండ గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజీ మంగళవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా లింగాజీ మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో రోడ్డు మంజూరు చేసినందుకు స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో నిడిగొండ పీఏసీఎస్ చైర్మన్ గంగిడి నర్సింహా రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడుమహ్మద్ అబ్బాస్ మియా. జక్కుల కుమార్ తూడి శ్రీనివాస్, మాళ్ల వీరస్వామి, కోలసత్యం, కొలిపాక రాజ్ కుమార్, లక్ష్మా రెడ్డి, చింత సుందర్, భాస్కర్, అంజనేయులు, ప్రకాష్, యాదగిరి, మాళ్ల రాజు తదితరు లు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన అవసరం

- ఎస్సై తాడవేనా శ్రీనివాస్



**రామగిరి(పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 09 అక్షరం న్యూస్:**
సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని రామగిరి ఎస్సై తాడవేనా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో గల కుర్మ పల్లె లో ప్రజలకు సైబర్ నేలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ డదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930, అత్యవసర పరిస్థితుల్లో 100 ట్రోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారు.

# విధి కుక్కలకు వింత రోగాలు...

-వ్యాధుల బారిన పడుతున్న విధి కుక్కలు...
-వింత వ్యాధులతో గ్రామాల్లో సంచరిస్తున్న వైనం...
-చర్మ వ్యాధుల బారిన పడుతున్న విధి కుక్కలు, ప్రజలకు సోకుతుందేమోననే ఆందోళలో ప్రజలు...



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 09 అక్షరం న్యూస్:**
రామగిరి మండలంలోని నవాబ్ పేట, నాగేపల్లి, సెంటనరీ కాలనీ, బేగంపేట గ్రామాల్లో విధి కుక్కలకు ఫంగస్ వచ్చి,వింత రోగాలు,చర్మ వ్యాధులతో యదేచ్ఛగా తిరుగుతున్నాయి. వింత రోగాలతో కుక్కల ఒంటి పై బొచ్చు ఊడిపోయి చర్మ వ్యాధులతో, నోట్లో నుండి నురగలు తీస్తూ సంచరిస్తుంటే, ఇది గమనించిన ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. చర్మం తోలు ఊడిపోయి బక్క చిక్కి, నిరసించి, గ్రామాల్లో దర్శనమివ్వడంతో విధి కుక్కలకు ఏదో వైరస్ సోకిందని, ఇది ఏ మహమ్మారో నని,ఇది ప్రజలకు సోకుతుందేమోనని, భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే పాఠశాలలకు వెళ్లే పిల్లలపై రెచ్చిపోతు, వెంబడించి గాయపరిచే ప్రమాదం పొంచి ఉంది. ఇంత జరుగుతున్న ప్రభుత్వం కానీ, ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడ విచారకరం. తక్షణమే ఉన్నత అధికారులు చొరవ తీసుకోని వింత వ్యాధులతో బాధపడుతున్న వీధి కుక్కల బారి నుండి ప్రజలనుకాపాడాలని,విధి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ప్రజలు,ప్రజా సంఘాలు కోరుతున్నారు.

# హైస్కూల్‌లో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 9/అక్షరం న్యూస్ :-**
ప్రజాకవి కాళోజి నారాయణ రావు జయంతి ని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవం ను జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థుల కు డ్రాయింగ్,వ్యాస రచన,50 మంది తెలంగాణ కవుల చిత్ర పటాలను ప్రదర్శించి వారి రచనలు విద్యార్థుల చే పరిచయం,చేయడం జరిగింది. ఇంకా క్విజ్, ఉపన్యాసం, పద్యాల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గతంలో తెలంగాణ యాసను ఈసాడించుకోవడం జరిగింది, ఇలాంటి సందర్భంలో కాళోజి లాంటి మహనీయులు మన తెలంగాణ యాస భాష లను, మన మాండలికాలను కాపాడుకోవాలి అని చెప్పి తెలంగాణ వ్యాప్తంగా నాగొడవ లాంటి రచన లతో ఉత్తేజ పరచడం జరిగింది. అలాగే మనం కూడా ప్రస్తుత సమాజం లో మన భాషా యాస లను గొప్పగా చెప్పుకోవాలి అని చెప్పారు. మండల విద్యాధికారి యాదగిరి మాట్లాడుతూ భావి పౌరులు అయినా మీరు చిన్నపటి నుండే బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని చెప్పడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమం లో తెలుగు ఉపాధ్యాయులు అగుర్తి సురేష్, సంపంగి లక్ష్మికుమారి,చారాల సత్యనారాయణ,ఉపాధ్యాయులు గంగుల శ్రీనివాస్, ముదిగిరి సదయ్య, నర్సింహ రెడ్డి, కుమారస్వామి, కృష్ణవేణి, మధు, యాదగిరి, మదన్మోహన్, శ్రీనివాసులు, చందర్, భద్రాసింగ్, శ్రీవిద్య, శ్రీనివాస్, రాజేందర్, జ్యోతి, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి రామగుండం గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో హెచ్ఎంఎస్ నామినేషన్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఈనెల 25న జరిగే ఎన్టిపిసి రామగుండం గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో మంగళవారం హెచ్ఎంఎస్ అనుబంధ ఎన్టిపిసి డెమొక్రటిక్ ఎంప్లాయిస్ యూనియన్ తన నామినేషన్ దాఖలు చేసింది. ఏ డియం బిల్డింగ్ లోని ఎన్నికల కార్యాలయంలో హెచ్ఎంఎస్ నాయకులు మేకల రామస్వామి హెచ్ ఎం ఎస్ తరఫున తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారి విజయ్ కుమార్ సిగ్దర్ కు సమర్పించారు. కాగా సోమవారం సిఐటియు, బి ఎం ఎస్, ఐ ఎన్ టి యు సి మూడు యూనియన్లు తమ నామినేషన్లు సమర్పించాయి. ఈనెల 11న ఉపసంహరణ గడువు 12న పరిశీలన ఉంటుంది. యూనియన్ కార్యాలయాల వద్ద ఎన్నికల సందడి కనిపిస్తోంది.

# రైతులకు యూరియా తక్షణమే అందించాలి.. మాజీ ఎమ్మెల్యే దాసరి

**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 9 అక్షరం న్యూస్:**

రైతులకు యూరియా తక్షణమే అందించాలని పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటుచేసిన ధర్నాలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పూత దశలో ఉంది ఇప్పుడు యూరియా వేయకపోతే దిగుబడి రాదని అన్నారు రైతులందరూ కష్టపడి సాగు చేసినటువంటి పైర్ లో యూరియా వెయ్యకపోవడం వలన పైర్ పూర్తి స్థాయిలో ఎదుగుదల లేకపోవడం ఎర్రబడిపోయి పంట పండే పరిస్థితిలో కూడా పంట కోల్పోయే పరిస్థితి కనబడుతుందన్నారు.

ఇంత దారుణం జరుగుతున్న ఈ ప్రభుత్వం గాని యంత్రం గాని రైతులను ఆదుకోవాలని సంకల్పం లేకుండా మోసపు మాటలు చెబుతూ అబద్ధపు మాటలు చెప్తుందన్నారు ఏ ఎరువైన అదులుబట్టి వేసినప్పుడే ఆ పైర్ ఎదుగుదలకు సహకరిస్తుందన్నారు అదులు తప్పిన తర్వాత ఆ యూరియా వేసిన కూడా ఉపయోగం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం, మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు, మాజీ ఉపసర్పంచ్ సుదాటి కర్ణాకర్ రావు ,యూత్ మండల అధ్యక్షులు నూనెటి కుమార్ యాదవ్, మాజీ ఎంపీటీసీ మాదాసి చంద్రు మరియు బిఆర్ఎస్ నాయకులు వొడ్నాల శ్రీనివాస్, నిదానపురం దేవయ్య, జక్కే విష్ణువర్ధన్ గౌడ్, దరుముల రవి, సారంగపాణి,ఈర్ల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంక్ కోసం కాకుండా ప్రజల కోసం పని చేయండి...

## జాయింట్ కలెక్టర్ అరుణ శ్రీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్వచ్ఛ సర్వేక్షణ్ -2025 లో రామగుండం నగరం ఉత్తమ ర్యాంకు సాధించేందుకు మున్సిపల్ సిబ్బంది కృషి చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) %ండ% కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్ -2025 పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ %-% 2025 లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు అవసరమైన ఎఫ్ ఎస్ టి పి , , డి ఆర్ సి సి , కంపోస్ట్ యార్డ్ , డంపింగ్ యార్డ్ , ఓ డి ఎఫ్ ప్లస్ ప్లస్ ధృవీకరణతవం పాటు యంత్రాలు , మౌళిక వసతులు ఉన్నాయని అన్నారు. తడి చెత్త , పొడి చెత్త ఇంటి వద్దనే వేర్వేరుగా సేకరించి రీసైకిలింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా ఎక్కువ మార్కులు పొందే అవకాశం ఉన్న దృష్ట్యా సిబ్బంది దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ %-% 2025 లో మొత్తం 12, 500 మార్కులు ఉండగా గరిష్ట మార్కులు సాధించడానికి అందులో పేర్కొన్న ప్రతి అంశం పై అవగాహన పెంపొందించుకొని అమలు పరచాలని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన వారికి జరిమానా విధించాలని అన్నారు. ఈ సంధర్భంగా ఎకో వారియర్స్ కన్సల్టెన్సీ ప్రతినిధులు శివ కృష్ణ , కరుణాకర్ , మహేంద్ర పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ తో స్వచ్ఛ సర్వేక్షణ్ -2025 మార్గదర్శకాలు వివరించడంతో పాటు మెరుగైన ర్యాంకు సాధించడానికి అనుసరించాల్సిన మార్గాలపై అవగాహన కల్పించారు . ఈ వర్క్ షాప్ లో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , మెప్మా టి ఎం సి రజనీ తో పాటు వార్డు అధికారులు , సి ఓ లు సానిటరీ ఇన్స్పెక్టర్లు , జవాన్లు , ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజికి పుష్పాంజలి ఘటించిన నగరపాలక అధికారులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి పురస్కరించుకొని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) %ండ% కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ%శీ%లో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సెక్రెటరీ ఉమా మహేశ్వర రావు , ఎ సి పి. శ్రీ హరి , ఆర్ ఓ ఆంజనేయులు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , మెప్మా టి ఎం సి రజనీ , సి ఓ లు , నగర పాలక సంస్థ సిబ్బంది తదితరులు నివాళులర్పించారు.

## మాజీ సర్పంచ్ సుష్మ రాజ్ గోపాల్ గౌడ్ కుటుంబానికి పరమార్శ – గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 9/అక్షరం న్యూస్ :**





-నెల్లికుదురు మండలం బొడ్లాడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ మండ సుష్మ రాజగోపాల్ గౌడ్ తండ్రి రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి జలగం వెంకన్న అకాల మరణం చెందగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వెంకన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపి సుష్మ రాజగోపాల్ గౌడ్ కి,వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు సిపిఎం రాష్ట్ర నాయకులు భిక్షమయ్య గౌడ్ దంపతులు,కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్..ఈ పరామర్శలో వీరితో పాటు మాజీ సర్పంచ్ నరేందర్ ఉన్నారు.

# గురుదేవ్ విద్యాలయంలో తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల సెప్టెంబర్ 9/ అక్షరం న్యూస్/**





తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా గురుదేవ్ విద్యాలయం నందు భాషా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రజా కవి పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు హెచ్ జీ వి ప్రసాద్ అకాడమిక్ కోఆర్డినేటర్స్ ఎంవి సుబ్రహ్మణ్యం జి శ్రీనివాస్ తెలుగు ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థుని విద్యార్థులు తెలుగు భాష గొప్పదనం ఉట్టిపడేలా చక్కటి పాటలతో అభినయంతో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.వేమన సుమతి శతక పద్యాలు అష్టదిగ్గజ కవులుగా అవధాన ప్రక్రియను అద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల తల్లిదండ్రులు మనసు ను పులకింపజేశాయి.కన్నుల విందుగా ఉన్న విద్యార్థుల ప్రదర్శనకు పలువురు మంత్ర ముగ్ధులై ప్రశంస జల్లులను కురిపించారు.

# లిఆపదలో ఉన్న పేషెంట్లకు రక్తదానం చేసి ప్రాణాలు నిలబెడుతున్న కటుకు వినయ్ కుమార్ మిత్ర బృందం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**




రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటోవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ నాగులమ్మ గుడి లైన్లో నివాసం ఉండే పోల రమేష్ కు కటుకు వినయ్ కుమార్ మిత్ర బృందం మూడు బాటిల్స్ రక్తదానం చేశారు. గత వారం రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మూడు రోజుల క్రితం గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా రమేష్ కు బ్లడ్ తక్కువగా ఉందని డాక్టర్లు సూచించగా గత మూడు రోజుల నుండి రోజుకు ఒక యూనిట్ బ్లడ్ ఎక్కియడం జరుగుతుందని ఈరోజుతో మూడు యూనిట్ల బ్లేడ్ దాతల సహాయంతో అందించినట్లు పోల రమేష్ కుటుంబ సభ్యులు తెలిపారు. పేషెంట్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ల సూచన మేరకు బ్లడ్ కావాలని చెప్పగానే మేము మా డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కు ఫోన్ చేసి తెలుపగానే కటుకు వినయ్ కుమార్ మిత్ర బృందం ద్వారా మాకు రక్తదానం చేశారని ఇప్పటికి మూడు బాటిల్స్ రక్తం ఎక్కియడం జరిగిందని చెప్పారు. మాఆపద సమయంలో మమ్మల్ని వారి కుటుంబ సభ్యులుగా భావించి మాకు రక్తదానం చేసి మా ప్రాణాలు నిలబెట్టిన కటుకు వినయ్, మిత్రబృందం గంధ్ర అశోక్,జుల సతీష్, శ్రావణ్ ఈ దాతల సహాయం వెలకట్టలేనిదని కృతజ్ఞతలు తెలిపారు. మా జీవితం ఉన్నంతవరకుఈ దాతల సహాయం మర్చిపోమని పోల రమేష్ కుటుంబ సభ్యులు తెలిపారు రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ నుండి పేషెంట్ బంధువులు బ్లడ్ అవసరం ఉన్నదని వినయ్ కుమార్ కు ఒక్క ఫోన్ కాల్ చేసి చెప్పగానే తన మిత్ర బృందాన్ని పంపిస్తు రక్తదానం చేసేలా యువకులను ప్రోత్సహిస్తు ఇతరులకు ఆదర్శంగా ఉండే విధంగా రక్తదానం చేస్తున్న కటుకు వినయ్ కుమార్ ను పలువురు అభినందిస్తున్నారు

# కీటక జనిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 09 అక్షరం న్యూస్**

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆశ నోడల్ సూపర్వైజర్ ల సమీక్ష సమావేశం నిర్వహించామని డాక్టర్ వి. వాణిశ్రీ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి అన్నారు ఈ కార్యక్రమంలో సీజనల్ వ్యాధులు మరియు కీటక జనిత వ్యాధుల నివారణపై తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలలో అవగాహన కల్పించాలి అని అన్నారు ఆశల ద్వారా ఇంటింటి జ్వరం సర్వే కొనసాగించాలి అని, డ్రై డే ఫ్రై డే నిర్వహించాలని అన్నారు ఆశలు గర్భిణీ స్త్రీలను సందర్శించి నమోదు చేసుకోవడం, సలహాలు ఇవ్వడం ఎ. ఎన్.సి. పరీక్షలకు పి.హెచ్.సి. కి తీసుక రావడం, ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసూతి జరిగేలా ప్రోత్సహించాలి అని అన్నారు ఇందుకు 102 సేవలు వినియోగించుకునేల చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమములో ప్రోగ్రామ్ అధికారులు, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ సుధాకర్ రెడ్డి, డాక్టర్. బి. కిరణ్ కుమార్ మరియు శ్రీమతి దయమని జిల్లా ఆశ నోడల్ అధికారి పాల్గొన్నారు

# మాతృ మరణాలను నివారించుటకు ఎర్లీ రిజిస్ట్రేషన్



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 09 అక్షరం న్యూస్**

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు డాక్టర్ వి. వాణిశ్రీ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, చైర్ పర్సన్ గా నిర్వహించారు. జిల్లాలో ఒకటి మాతృ మరణం జరిగినది ఇది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రాఘవాపూర్ పరిధికి చెందినది ఆ మాతృ మరణం కారణాలపై స్థానిక సిబ్బందితో సమీక్ష నిర్వహించారు మాతృ మరణాలు నివారించుటకు ఎర్లీ రిజిస్ట్రేషన్, నాలుగు ఏ.ఎన్. సి పరీక్షలను చేయించడం, బర్త్ ప్లానింగ్ చేయడం మరియు హైరిస్కు గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి తగిన చికిత్స లను ఆస్పత్రి యందు అందేలా చూడాలని అన్నారు ఈ కార్యక్రమములో ప్రోగ్రామ్ అధికారులు, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్. బి. కిరణ్ కుమార్, గైనకాలజిస్ట్ లు డాక్టర్ సదానందం, డాక్టర్ స్రవంతి, అనస్తీయా డాక్టర్ భవాని, వైద్య అధికారి డాక్టర్ మమత, శ్రీమతి వి. జమున, నర్సింగ్ సూపరింటెండెంట్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా కాలోజీ జయంతి వేడుకలు



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 9/అక్షరం న్యూస్ :-**

కాలోజీ నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ కాలోజీ చిత్రపటానికి పూలమాల వేశారు.అనంతరం ప్రసంగిస్తూ కాలోజీ కవిత్వం, ఆయన సాహిత్య స్ఫూర్తి, సమాజంపై చూపిన ప్రభావం గురించి వివరించారు.నా గొడవ పేరుతో సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా స్పందించిన వ్యక్తి కాళోజీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## వినాయకుని శోభయాత్రలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 9 అక్షరం ప్రతినిధి**

చందానగర్ డివిజన్ పరిధిలోని మంజీర రోడ్డులో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక నిమార్జనం శోభ యాత్రలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు చేసిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడు అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని, ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని, ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు, దేవగణాలకు అధిపతి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు, సకల లోకాల సర్వజనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయకచవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు. పండుగను చక్కటి వాతావరణంలో కుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది. వినాయక చవితిపండుగను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని ,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ,భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## ధర్మారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 09 అక్షరం న్యూస్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ధర్మారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. పత్తిపాక గ్రామంలోని పల్లె దవాఖానా, అంగన్వాడి సెంటర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, మల్లాపూర్ లోని సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్, బంజేరుపల్లి లోని ప్రాథమిక పాఠశాల, లంబాడి తండా లోని ప్రాథమిక పాఠశాల, ధర్మారం గెస్ట్ హౌస్, తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం, నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పత్తిపాక ఉన్నత పాఠశాలలో ర్యాంపు, అంతర్గత రోడ్డు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. మల్లాపూర్ రెసిడెన్షియల్ స్కూల్ నందు వంట గది సెక్షన్ , డార్మెంటరీ మరమ్మత్తులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. లంబాడితండా (బి) ప్రాథమిక పాఠశాలలో ప్రహరి గోడ నిర్మాణానికి కలెక్టర్ నిధులు మంజూరు చేశారు. ధర్మారం మండలంలో ఉన్న పంచాయతీ రాజ్ అతిథి గృహం మరమ్మత్తు పనులను కలెక్టర్ పరిశీలించారు.

ఎంపీడీవో కార్యాలయం పరిశీలించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండ్ చేయాలని, లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, నిరుపేదలకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయలు ముందస్తు రుణం అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ధర్మారం మండలంలో కోటి 56 లక్షల ఎంతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం పనులను పరిశీలించి పనులు 40 రోజులలో పూర్తి చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ధర్మారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల పంచాయతీ అధికారి రమేష్, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజశేఖర్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# మిషన్ భగీరథ నీటి సంపులో పడి ఇద్దరు మృతి

## ఇద్దరి పరిస్థితి విషమం

**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల సెప్టెంబర్ 9/ అక్షరం న్యూస్/**



ఉంజుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మిషన్ భగీరథ ఓవర్ హెడ్ (సంపులో) నీటిని తోడేందుకు మోటర్ అమర్చేందుకు నలుగురు కార్మికులు సంపులో దిగిన్నారు.అందులో ఇద్దరు కార్మికులు మృతిచెందగా మరో ఇద్దర పరిస్థితి విషమంగా ఉంది. వారికి సిహెచ్సి వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం రిఫర్ చేశారు.మృతులు లింగాపురం పాడు గ్రామానికి చెందిన నీలం తులసి రాం (38) ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఉంజుపల్లి గ్రామానికి చెందిన కాక మహేష్ (36) ఇతనికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.సంపులో పడిన వ్యక్తులను రక్షించడానికి వెళ్లి ఇతడు మృత్యువాత పడ్డాడు. అనసూరి అప్పల రాజు (55) కాకినాడ గ్రామానికి చెందినవాడు. తాడిగడప ఇసాక్ (50) ఇతను తనుకు గ్రామానికి చెందినవాడు. వీరిద్దరి పరిస్థితి విషమంగా ఉంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఈ ప్రమాదం సంభవించిందని మృతుల బంధువులు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న ఎల్లంకి రజనీ దేవి




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 09 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కు చెందిన ఎల్లంకి రజనీ దేవికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కలెక్టర్ కోయ శ్రీహర్ష మరియు డిఇఓ మాధవి అందజేసి ఘనంగా శాలువాతో సత్కరించారు సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ప్రైవేట్ టీచర్స్ విభాగం నుండి ఎల్లంకి రజినీ దేవి గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న ఉపాధ్యాయ సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎల్లంకి రజనీ దేవి సేవలను కలెక్టర్ కోయ శ్రీహర్ష మరియు డిఇఓ మాధవి అభినందించారు కాగా ఎల్లంకి రజనీదేవికి అవార్డు దక్కడం వల్ల ఎల్లంకి శ్రీనివాస్ మిత్రులు శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు నేరుగా అందించాలి..

## ఇంటింటి సర్వే ద్వారా మండల కమిటీలు అర్హులను గుర్తించాలి...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/బూర్గంపాడుబీ అక్షరం న్యూస్/ సెప్టెంబర్ 9:**



తెలంగాణ మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు నేరుగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు అందించడానికి మండల్ లెవెల్ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇంటింటికి తిరిగి అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి వారి పేర్లు నమోదు చేయాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.మంగళవారం నాడు బూర్గంపాడు మండలంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఆది కర్మయోగి అభియాన్ పథకం ప్రతిస్పందనాత్మక పాలనా కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది కర్మయోగి అభియాన్ పథకం సంబంధించిన కార్యక్రమాలు మండలంలోని నకిరిపేట, ఉప్పుసాక, కృష్ణ సాగర్ గ్రామాలలోని గిరిజనులకు మండల్ లెవెల్ కమిటీ సభ్యులు ముందుగా గిరిజన గ్రామాలకు సందర్శించినప్పుడు గ్రామములో గ్రామ సభ ఏర్పాటుచేసి పథకాలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రత్యేకంగా ఒక బోర్డుపై వ్రాయించి, ప్రజలకు ముందుగా వారికి అర్థమయ్యే రీతిలో బోధన, ప్రజలు ఆలోచించేలా ప్రోత్సహించాలని అన్నారు.గిరిజన గ్రామాలలో ప్రకటించిన షెడ్యూలు ప్రకారము తప్పనిసరిగా మండల్ లెవెల్ కమిటీ సభ్యులు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు గురించి అవగాహన కల్పించి వారు తీసుకునేలా చూడాలని అన్నారు. ఆయా గ్రామంలలో ఒక్కొక్క శాఖకు ఎన్జీవో సాథిలను నియమించుకొని వారి ద్వారా గిరిజన ప్రజలకు అర్థమయ్యేలా వారి భాషలోనే తెలియజేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పథకాల గురించి గ్రామస్తులు చర్చించుకొని పథకాలు లబ్ధి పొందేలా చూడాలని అన్నారు. అర్హులైన గిరిజనులకు పథకాలతో పాటు మరియు గ్రామంలోని సమస్యలు తెలుసుకొని ఆయా గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాలని అన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్యం, అంగన్వాడి సెంటర్లు, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా విడుదలయ్యే పథకాలతో పాటు గిరిజన గ్రామాలలో అనేక రకాల వనరులు అందుబాటులో ఉన్నాయని, ఆ వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు వారి దరికి చేరేలా చూడాలని, గ్రామాలలో ఉత్సాహవంతులైన యూత్ మరియు పెద్దలకు క్లుప్తంగా తెలియజేస్తే గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ పథకాల గురించే చర్చించుకొని లబ్ధి పొందుతారని, మంచి ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం మండల్ లెవెల్ కమిటీలు బాధ్యతతో ముందుకు తీసుకొని పోయేలా చూడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలోఎంపీడీవో మరియు ఆది కర్మయోగి అభియాన్ పథకం మండల నోడల్ అధికారి జమాల్ రెడ్డి, నాగరాజు హెచ్ డబ్ల్యు ఓ, బి. రవి హెచ్ఈవో, ఉషారాణి హెచ్ఎం, రాంబాబు సిసి, జగదాంబ ఐసిడిఎస్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# తక్కేళ్లపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ చైర్మన్ నారాయణ రావు.

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 9/అక్షరం న్యూస్ :**



-శాసన మండలి సభ్యులు తక్కేళ్లపల్లి రవీందర్ రావు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా తక్కేళ్లపల్లి రవీందర్ రావు పుట్టినరోజును పురస్కరించుకొని కేసముద్రం మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణ రావు మహబూబాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాల్వతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో బారసా నాయకులు ఉన్నారు.

# కాళోజీ ఒక సమాజ విప్లవ శంఖం

ఎధైర్యానికి చిరునామా-పాలకుల పాలిట సింహ స్వప్నం

ఎపుట్టుక నీది, చావు నీది, కానీ నీ బ్రతుకంతా దేశానిది అని ఎలుగెత్తి చాటిన మహనీయుడు

అన్యాయాన్ని ఎదిరించే వాడు నా ఆప్తుడు అని ప్రకటను

ఎనేటి యువత ఆయన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకై ఉద్యమించాలని పిలుపు

ఎతెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్

**మహబూబాబాద్ కేసముద్రం /సెప్టెంబర్ 9/ అక్షరం న్యూస్ :-**

అన్యాయాన్ని సహించరాదని పాలకులు ఎంత నియంతలైనా నిగ్గదీసి నిడదీయాలని ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని తన కవితా సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్య పరిచిన కాళోజీ అడుగుజాడల్లో నేటి యువత నడవాలని తన ఆశయ సాధనకై అందరూ సమరం సాగించాలని అప్పుడు మాత్రమే దేశం అభివృద్ధి బాటలో పయనిస్తుందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపునిచ్చారు.సాహిత్యం, ఉద్యమాలకు మార్గదర్శకుడైన మహాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని,కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మహనీయ కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ 1914లో కరీంనగర్ జిల్లాలోని మధిరపల్లి గ్రామంలో జన్మించిన కాళోజీ నారాయణరావు,చిన్ననాటి నుండే సమాజ సమస్యలపై సున్నిత దృష్టి కలిగిన వ్యక్తని, తెలుగు, ఉర్దూ,హిందీ, మరాఠీ భాషల్లో సమాన నైపుణ్యం కలవాడని కవిత్వం కొందరికి కేవలం సాహిత్యమే,కానీ కాళోజీకి మాత్రం కవిత్వం అంటే సమాజం కోసం చేసే శబ్దమని,ఆయన రాసిన ప్రతి పద్యం అన్యాయంపై ఆగ్రహం అని, బలహీనుల పట్ల మమకారం అని, మానవత్వం పట్ల గౌరవం అని, అందుకే ఆయనను “పిప్పిరి పాటల కవి” పిలిచే వారని అన్నారు.పుట్టుక నీది చావు నీది కానీ నీ బ్రతుకంతా దేశానిది అని ఎలుగెత్తి చాటిన మహనీయుడని ప్రశంసించారు.తెలంగాణ ఉద్యమ కాలంలో “పరాయివాడు మోసం చేస్తే పొలిమేర దాకా తరమాలి,మనోడే మోసం చేస్తే పాతర వేయాలి “ అని గర్జించిన దీశాలి అని అన్నారు.ఆయన సేవలకు గుర్తుగాను భారత ప్రభుత్వం ఆయనను 1992లో పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించిందని, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన స్మారకార్థం కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం స్థాపించిందని, అంతేకాదు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 9, కాళోజీ జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా ప్రకటించి సముచిత గౌరవం ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి వీసం నర్సయ్య, అప్పాల నాగరాజు, తదితరులు తదితరులు పాల్గొన్నారు




# రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రజా కవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి అని ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదు తో గౌరవించిందన్నారు. కాళోజి జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని ఆయన సాహిత్యం ఉద్యమ సాధనలో స్ఫూర్తిని నింపిందని, అన్నివేళలా ఆదర్శం అని అన్నారుకాళోజీ కి నివాళులు అర్పించిన వారిలో అడ్మిన్ ఇంచార్జ్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వివిధ వింగ్స్ ఇన్స్ స్పెక్టర్లు, సీపీఓ సూపర్డెంట్లు, సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.

# బిజినెస్

## పోస్టాఫీసులో సూపర్ స్కీమ్.. ఇందులో ఇన్వెస్ట్ చేస్తే లక్షాధికారి కావచ్చు!




ఈ పథకం లాక్-ఇన్ పిరియడ్ 5 ??సంవత్సరాలు. మీరు ఈ పొదుపు పథకంలో పెట్టుబడి పెట్టడానికి మీ ఖాతాను తెరిచి, ఒక సంవత్సరం పాటు ఉంచిన తర్వాత దాన్ని మూసివేస్తే, మీరు చేసిన పెట్టుబడి మొత్తాన్ని మాత్రమే..ప్రతి ఒక్కరూ తాము కష్టపడి సంపాదించిన డబ్బును సురక్షితమైన, గొప్ప రాబడిని ఇచ్చే ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని కోరుకుంటారు. అందుకే మీరు కూడా ఈ ఆలోచనను దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే, పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలు మీకు గొప్ప ఎంపికగా ఉంటాయి.ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు మీకోసం ఒక బలమైన నిధిని సృష్టించుకోవచ్చు. పోస్టాఫీస్ పథకాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది. అందుకే అందరూ జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం అంటే పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాల %చీూజ%ని పెట్టుబడికి ఉత్తమమైనదిగా భావిస్తారు. పోస్టాఫీసు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (%చీూజ%) పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు కేవలం ఐదు సంవత్సరాలలో మీ కోసం మంచి నిధిని నిర్మించుకోవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు దాదాపు రూ.5 లక్షల ప్రయోజనాన్ని పొందవచ్చు.జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం (%చీూజ%) పథకం పెట్టుబడిదారులకు మంచి వడ్డీని ఇవ్వడానికి కూడా ప్రసిద్ధి చెందింది. ఈ పథకం దాని రాబడి, ప్రయోజనాల కారణంగా అత్యంత ప్రజాదరణ పొందిన చిన్న పొదుపు పథకాలలో ఒకటిగా ఉంది. జాతీయ పొదుపు ధృవీకరణ పత్రంలో పెట్టుబడి పెట్టడానికి, మీరు ఏదైనా పోస్ట్ ఆఫీస్ పథకంలో కనీసం రూ. 1,000 తో ఖాతాను తెరవవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడంపై, పెట్టుబడిపై వార్షికంగా 7.7 శాతం వడ్డీని ఇస్తున్నారు.నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్ ద్వారా లభించే ఈ వడ్డీ రేటు కాంపౌండింగ్ ప్రాతిపదికన అందిస్తుంది. ఈ పథకంలో రాబడి మొత్తం 5 సంవత్సరాల తర్వాత మాత్రమే పెట్టుబడిదారుడి ఖాతాకు బదిలీ చేస్తారు.ఈ పథకం లాక్-ఇన్ పిరియడ్ 5 ??సంవత్సరాలు. మీరు ఈ పొదుపు పథకంలో పెట్టుబడి పెట్టడానికి మీ ఖాతాను తెరిచి, ఒక సంవత్సరం పాటు ఉంచిన తర్వాత దాన్ని మూసివేస్తే, మీరు చేసిన పెట్టుబడి మొత్తాన్ని మాత్రమే తిరిగి పొందగలరు. మీరు వడ్డీ ప్రయోజనాన్ని పొందే అవకాశాన్ని కోల్పోవచ్చు. మీరు 1 లక్ష డిపాజిట్ చేసినట్లయితే 5 సంవత్సరాల తర్వాత మీకు దాదాపు 1.45 లక్షలు లభిస్తాయి. ఈ పథకంలో, మీరు మీ పిల్లల పేరు మీద కూడా సులభంగా ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం నిబంధనల ప్రకారం, మీరు 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల పేరు మీద ఖాతా తెరిస్తే, తల్లిదండ్రులు ఖాతాను నిర్వహిస్తారు. పోస్టాఫీసులోని నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ 5 సంవత్సరాల పాటు ఒకేసారి రూ. 5 లక్షలను డిపాజిట్ చేయడం ద్వారా పెట్టుబడిదారులు చాలా ప్రయోజనం పొందవచ్చు. దీనిపై ప్రస్తుత వడ్డీ రేటు సంవత్సరానికి 7.7%. ఈ పథకంలో ప్రతి సంవత్సరం మీ డిపాజిట్ మొత్తానికి వడ్డీ జోడిస్తారు. తరువాతి సంవత్సరంలో మీరు ఆ పెరిగిన మొత్తంపై వడ్డీని పొందుతారు. ఉదాహరణకు మొదటి సంవత్సరంలో 5 లక్షలపై రూ.38,500 వడ్డీ మొత్తాన్ని రూ.5,38,500. అదేవిధంగా ప్రతి సంవత్సరం వడ్డీని జోడించడం ద్వారా 5 సంవత్సరాలు పూర్తయిన తర్వాత మొత్తం రూ.7,24,513 అవుతుంది. మీరు మొత్తం రూ.2,24,513 నికర లాభం పొందవచ్చు.

## రెండేళ్ల కిందటి లక్ష రూపాయలు ఇప్పుడు 12 లక్షలు.. ధనవంతులను చేసిన స్టాక్స్!



మార్కెట్లో పెట్టుబడి పెట్టేటప్పుడు మీరు మల్టీబ్యాగర్ స్టాక్‌లను కనుగొని వాటి రాబడిని చూడాలి. 2 సంవత్సరాల క్రితం రూ.29 ధర ఇప్పుడు రూ. 382 ధరకు చేరుకున్న మల్టీబ్యాగర్ స్టాక్ గురించి తెలుసుకుందాం. నేడు మల్టీబ్యాగర్ స్మాల్-క్యాప్ స్టాక్‌లు దృష్టి సారించాయి.. స్టాక్ మార్కెట్లో పెట్టుబడిదారులకు గొప్ప రాబడిని ఇచ్చిన అనేక స్టాక్‌లు ఉన్నాయి. దేశంలోని ప్రముఖ మెటీరియల్ హ్యాండ్లింగ్, మౌలిక సదుపాయాల పరికరాల తయారీదారులలో ఒకటైన లిమిటెడ్, దలాల్ స్ట్రీట్ పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించింది. దాని షేర్లు పెరుగుతూనే ఉన్నాయి. రికార్డులను బద్దలు కొట్టాయి. ఇటీవలి కాలంలో భారత స్టాక్ మార్కెట్‌లో అతిపెద్ద సంపద సృష్టికర్తలలో ఒకటిగా ఉద్భవించాయి. రెండేళ్ల క్రితం రూ. 29 ట్రేడింగ్ ధర నుండి ఈ స్టాక్ 1,141% పెరిగి రూ.363.90 స్థాయికి చేరుకుంది. మార్కెట్లో పెట్టుబడి పెట్టేటప్పుడు మీరు మల్టీబ్యాగర్ స్టాక్‌లను కనుగొని వాటి రాబడిని చూడాలి. 2 సంవత్సరాల క్రితం రూ.29 ధర ఇప్పుడు రూ. 382 ధరకు చేరుకున్న మల్టీబ్యాగర్ స్టాక్ గురించి తెలుసుకుందాం. నేడు మల్టీబ్యాగర్ స్మాల్-క్యాప్ స్టాక్‌లు దృష్టి సారించాయి. %ు×ూ% లిమిటెడ్ కంపెనీ షేర్లు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో %దీూజు%లో 4.99% లాభంతో రూ. 382.05 వద్ద ట్రేడవుతున్నాయి.

## 3400 కిలోల అక్రమ బంగారం సీజ్.. ఆర్బీఐకి అప్పగించిన కేంద్రం



సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్. ఈ ప్రభుత్వ సంస్థ నోట్లను ముద్రిస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో - 1,200 కోట్ల నోట్లను ముద్రించిందని ఆర్థిక మంత్రి చెప్పారు. 2016-17లో- కూడా తన అప్పులన్నింటినీ తిరిగి చెల్లించిందని అన్నారు.. 2024-%25 మధ్యకాలంలో ప్రభుత్వం 3.4 మెట్రిక్ టన్నుల బంగారాన్ని అంటే 3400 కిలోల స్మగ్లింగ్ ద్వారా పట్టుబడినట్లు, ఆ బంగారాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అప్పగించిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూన్ 9న తెలిపారు. ఈ పనులన్నీ సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ద్వారా చేఇనట్లు తెలిపారు. ఢిల్లీలో కొత్త కార్పొరేట్ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభిస్తూ సీతారామన్ ఈ విషయం వెల్లడించారు. ఇప్పుడు అక్రమంగా రవాణా చేయబడిన బంగారం పట్టుబడినప్పుడల్లా, దానిని ద్వారా శుద్ధి చేసి ఆపై అందజేస్తారు అని సీతారామన్ అన్నారు.2023%-%24లో మొత్తం 4,869 కిలోల స్మగ్లింగ్ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో మయన్మార్ సరిహద్దు స్మగ్లింగ్‌కు అతిపెద్ద స్మగ్లింగ్ మార్గంగా ఉండేది. అక్రమ బంగారం అక్రమ రవాణాను ఆపడం డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ బృందం బాధ్యత. ప్రతి సంవత్సరం ఇంత పెద్ద మొత్తంలో బంగారం పట్టుబడుతున్నప్పటికీ, సరిహద్దు దాటి అక్రమ రవాణాను పూర్తిగా ఆపడం ఇప్పటికీ ఒక సవాలుగానే ఉంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం



## మొక్కజొన్న పీచును పడేయకండి.. విషయాలు తెలిస్తే పీచును దాచి పెట్టుకుంటారు..

మొక్క జొన్నలను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఒకప్పుడు ఇవి కేవలం సీజన్‌లోనే అందుబాటులో ఉండేవి. కానీ ఇప్పుడు ప్రతి సీజన్‌లోనూ అందుబాటులో ఉంటున్నాయి. మొక్కజొన్నలను చాలా మంది ఉడకబెట్టి లేదా కాల్చి తింటారు. ఎలా తిన్నా కూడా ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. అయితే మొక్కజొన్నలను ఒలిచిన తరువాత కంకులను పడేస్తారు. కానీ వాటికి ఉండే పీచు మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అమెరికా, చైనా సంప్రదాయ వైద్య విధానంలో మొక్కజొన్న పీచును కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇందులో అనేక పోషకాలతోపాటు ఔషధ విలువలు కూడా ఉంటాయి. మొక్క జొన్న పీచు వల్ల మనకు కలిగే లాభాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.ఆర్థరైటిస్ నొప్పులకు..మొక్కజొన్న పీచులో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు, స్టైరాల్స్, సాపోనిన్స్, అల్లన్‌టోయిన్, ఆల్కలాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కణాలు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, డయాబెటిస్ రాకుండా చూసుకోవచ్చు. శరీరంలోని వాపులు సైతం తగ్గిపోతాయి. మొక్క జొన్న పీచులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ఈ పీచులో ఉండే మెగ్నీషియం వాపులను, నొప్పులను తగ్గిస్తుంది. అందువల్ల ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది.డయాబెటిస్ తగ్గేందుకు..మొక్కజొన్న పీచు వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. క్లోమ గ్రంథిలో డ్యామేజ్ అయిన బీటా కణాలు మరమ్మత్తులకు గురవుతాయి. దీంతో షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం తరచూ మొక్కజొన్న పీచును తీసుకోవడం వల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుందని తేల్చారు. అయితే పీచును నేరుగా తినలేరు కనుక దీన్ని నీటిలో వేసి మరిగించి తాగాల్సి ఉంటుంది. ఈ పీచు సహజసిద్ధమైన డైయురెటిక్‌గా కూడా పనిచేస్తుంది. శరీరంలో అదనంగా ఉన్న ద్రవాలను బయటకు పంపుతుంది. దీంతో పాదాలు, చేతుల్లో ఉండే వాపులు తగ్గిపోతాయి. అలాగే బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పీచు ఎంతో మేలు చేస్తుంది.మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లకు..మొక్కజొన్న పీచు మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లను సైతం తగ్గిస్తుంది. మూత్రాశయం, జననావయవాల దగ్గర బ్యాక్టీరియా, ఫంగస్ చేరకుండా చూస్తుంది. మూత్రం ధారాళంగా వచ్చేలా చేస్తుంది. శరీరంలోని వ్యర్థాలు పూర్తిగా బయటకు వెళ్లిపోతాయి. కిడ్నీ స్టోన్ల సమస్య ఉన్నవారు మొక్క జొన్న పీచు వేసి మరిగించిన నీళ్లను రోజూ తాగుతుంటే స్టోన్స్ కరిగిపోతాయి. మూత్రాశయ సంబంధ సమస్యలు ఉన్నవారికి కూడా ఈ కషాయం ఎంతగానో పనిచేస్తుంది. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు ఈ పీచును ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. దీని వల్ల చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి, మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఇలా మొక్కజొన్న పీచుతో అనేక లాభాలను పొందవచ్చు.

## మీరు రోజూ చేసే కూరల్లో తెల్ల ఉల్లిపాయలను వాడండి.. ఎన్ని లాభాలో తెలిస్తే షాకవుతారు..!



ఉల్లిపాయలను మనం రోజూ అనేక కూరల్లో వేస్తూనే ఉంటాం. ఉల్లిపాయలు లేకుండా ఏ కూర కూడా పూర్తి కాదు అన్న సామెత అందరికీ తెలిసిందే. ఉల్లిపాయలను కచ్చితంగా కూరల్లో వేయాల్సిందే. అయితే ఆరోగ్య పరంగా చూస్తే ఉల్లిపాయలు మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఉల్లిపాయల్లో పలు రకాలు ఉంటాయి. తెల్లవి, పింక్ రంగులో ఉండేవి, బ్రౌన్ రంగులో ఉండేవి. పింక్ రంగులో ఉండే ఉల్లిపాయలను ఎర్ర ఉల్లిపాయలు అని, కొందరు ఎర్ర గడ్డలు అని కూడా పిలుస్తారు. ఇక తెలుపు రంగులో ఉండే ఉల్లిపాయలను కొందరు తెల్ల గడ్డలు అని కూడా అంటారు. ఈ క్రమంలోనే రంగులో ఉన్న తేడాను బట్టి ఆయా ఉల్లిపాయలు అందించే ప్రయోజనాలు కూడా వేర్వేరుగానే ఉంటాయి. తెల్ల ఉల్లిపాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆర్థరైటిస్ నొప్పులు..తెల్ల ఉల్లిపాయల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్, క్వర్సెటిన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ వైరల్, యాంటీ హిస్టామైన్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక తెల్ల ఉల్లిపాయలను తింటే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల మన శరీరానికి జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు, నాడీ సంబంధ వ్యాధులు వంటి ప్రాణాంతక రోగాలు రాకుండా జాగ్రత్త పడవచ్చు. తెల్ల ఉల్లిపాయల్లో సల్ఫర్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి ఆర్థరైటిస్ నొప్పులను తగ్గిస్తాయి. వాపుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. అందువల్ల తెల్ల ఉల్లిపాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి.కొలెస్ట్రాల్ ఉన్నవారికి..తెల్ల ఉల్లిపాయల్లో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్స్ కారణంగా వీటిని తింటే మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. తెల్ల ఉల్లిపాయల్లో పొటాషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది శరీరంలోని ద్రవాలను సమతుల్యంలో ఉంచుతుంది. రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని నియంత్రిస్తుంది. దీని వల్ల హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. తెల్ల ఉల్లిపాయల్లో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. వీటిని తింటే క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకోవచ్చు. దీంతో పలు రకాల క్యాన్సర్లు రాకుండా ముందుగానే అడ్డుకోవచ్చు.జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..తెల్ల ఉల్లిపాయలను ప్రీ బయోటిక్ ఫుడ్‌గా చెబుతారు. అంటే వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందన్నమాట. తెల్ల ఉల్లిపాయలను తినడం ద్వారా ఐనులిన్ వంటి ఫ్రక్టాన్స్ వృద్ధి చెందుతాయి. ఇవి మంచి బ్యాక్టీరియా కిందకు వస్తాయి. దీంతో జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం లభిస్తుంది. తెల్ల ఉల్లిపాయల్లో ఉండే ఫైబర్ పేగుల్లో మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది. తెల్ల ఉల్లిపాయల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. కనుక తెల్ల ఉల్లిపాయలను రోజూ తింటే డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. ఇలా తెల్ల ఉల్లిపాయలతో అనేక లాభాలను పొందవచ్చు.

## ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాళోజీ జయంతి



చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్ 09( అక్షరం న్యూస్)

తెలంగాణ వైతాళికుడు, తెలంగాణ భాష దార్శనికుడు కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్నకొండ లో ప్రధాన ఉపాధ్యాయులు దీక్షితుల శ్రీనివాస్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు మేఘన శ్రీ, శ్రావిక, పూజ, శ్రీ హర్షిత్ కుమార్ లు కాళోజీ నారాయణ రావు గారి గురించి వివరించారు, తదనంతరం తెలుగు ఉపాధ్యాయురాలు డి. లక్ష్మి , సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పి. లక్ష్మణ్ కుమార్, గణిత ఉపాధ్యాయులు కానిగంటి రాజమౌళిలు మాట్లాడుతూ తెలంగాణ యాస ప్రాస ,ప్రాంతీయ భావం, భాష యొక్క గొప్ప తనం గురించి, భాష ఎప్పుడూ ప్రాంతీయ తత్వాన్ని పెంపొందించదు, భాష అనేది బావ ప్రకటన కోసం వాడుతారు. భాష లో రకాలు గలవు, చిహ్నాల ద్వారా, సైగ ల ద్వారా కూడా మన బావ ప్రకటన చేయొచ్చు అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ దీక్షితుల శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ కాళోజి నారాయణరావు నిజాం రాష్ట్రంలో నిజాం ప్రభుత్వంతో తన ప్రజల కోసం పోరాటం చేశాడని, ఉస్మానియా యూనివర్సిటీ లో విద్యార్థుల బహిష్కరణ లో పాల్గొన్న విద్యార్థులకు సహకారం అందించాడని ,అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం కృషి చేశారని, ఆయన ప్రజల కవి అని, అతని అడుగు జాడల్లో విద్యార్థులు నడవాలని, భాషలు ఎంత ఎక్కువగా నేర్చుకుంటే అంత గామెదడు చురుకుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, హరిత ,వెంకటేశ్వరరావు, శ్రీకాంత్ ,ఉమాదేవి ,చంద్రశేఖర్, కిషన్, సిఆర్పి అశోక్ కూడా పాల్గొన్నారు

## అక్రమంగా భూమి దున్నిన వ్యక్తి పైన కేసు నమోదు

కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 09/అక్షరం న్యూస్:

జమ్మికుంట మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన కొత్త ఎల్లారెడ్డి చెందిన భూమి సర్వే నెంబర్ 1350/%ూ% గల భూమిలో అక్రమంగా తేదీ 15.08.2025. రోజున అదే గ్రామానికి చెందిన కొత్త తిరుపతిరెడ్డి తన భూమిలో అక్రమంగా ప్రవేశించి దున్నుతుండగా నా భూమి లో ఎందుకు దున్నుతున్నావని ఎల్లారెడ్డి ప్రశ్నించగా తనను బూతులు తిడుతూ భౌతిక దాడికి పాల్పడి చంపుతానని బెదిరించాడని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## జమ్మికుంట పత్తి మార్కెట్ కు నూతన పత్తి విక్రయాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 09/అక్షరం 1

ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాళోజి జయంతి

చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్ 09( అక్షరం న్యూస్)

తెలంగాణ వైతాళికుడు, తెలంగాణ భాష దార్శనికుడు కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్నకొండ లో ప్రధాన ఉపాధ్యాయులు దీక్షితుల శ్రీనివాస్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు మేఘన శ్రీ, శ్రావిక, పూజ, శ్రీ హర్షిత్ కుమార్ లు కాళోజీ నారాయణ రావు గారి గురించి వివరించారు, తదనంతరం తెలుగు ఉపాధ్యాయురాలు డి. లక్ష్మి , సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పి. లక్ష్మణ్ కుమార్, గణిత ఉపాధ్యాయులు కానిగంటి రాజమౌళిలు మాట్లాడుతూ తెలంగాణ యాస ప్రాస ,ప్రాంతీయ భావం, భాష యొక్క గొప్ప తనం గురించి, భాష ఎప్పుడూ ప్రాంతీయ తత్వాన్ని పెంపొందించదు, భాష అనేది బావ ప్రకటన కోసం వాడుతారు. భాష లో రకాలు గలవు, చిహ్నాల ద్వారా, సైగ ల ద్వారా కూడా మన బావ ప్రకటన చేయొచ్చు అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ దీక్షితుల శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ కాళోజి నారాయణరావు నిజాం రాష్ట్రంలో నిజాం ప్రభుత్వంతో తన ప్రజల కోసం పోరాటం చేశాడని, ఉస్మానియా యూనివర్సిటీ లో విద్యార్థుల బహిష్కరణ లో పాల్గొన్న విద్యార్థులకు సహకారం అందించాడని ,అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం కృషి చేశారని, ఆయన ప్రజల కవి అని, అతని అడుగు జాడల్లో విద్యార్థులు నడవాలని, భాషలు ఎంత ఎక్కువగా నేర్చుకుంటే అంత గామెదడు చురుకుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, హరిత ,వెంకటేశ్వరరావు, శ్రీకాంత్ ,ఉమాదేవి ,చంద్రశేఖర్, కిషన్, సిఆర్పి అశోక్ కూడా పాల్గొన్నారు

### నూతనంగా వచ్చిన సిసికి వేరే క్లస్టర్ కు బదిలీ అయిన

# సి సి కి ఏపీఎంకు కార్యదర్శికి ఘన సన్మానం





ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 09

౦అక్షరం న్యూస్ ) ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామ సరోజినీ నాయుడు గ్రామ సంఘం భవనంలో ఘనంగా ఏపిఎం సంపత్ సీసీలు మారెళ్ళ శ్రీనివాస్ విజయ గ్రామ కార్యదర్శి లకు శాలువులతో ఘనంగా సన్మానించిన గ్రామైక్య సంఘం సభ్యులు గ్రామాఖ్య సంఘానికి గత పది సంవత్సరాలుగా సిసిగా పనిచేసిన మారెళ్ళ శ్రీనివాసులు వేరే క్లస్టర్ కు బదిలీ చేయగా వేరే క్లస్టర్లో పనిచేసిన సిసి విజయను అదేవిధంగా ఏపిఎం సంపత్ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి రామగిరి శ్రీకాంత్ ను ఘనంగా శాలువలతో సన్మానం చేశారు ఈ సందర్భంగా

సంఘ సభ్యులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి మా సంఘానికి అనేక సేవలందించి ప్రతి విషయంలో ఒక పెద్ద అన్న లాగా వివరించి సభ్యులను సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన సీసీ శ్రీనివాస్ వెళ్లిపోవడం బాధాకరమని అతను చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోమని కొనియాడారు ఈ సందర్భంగా సిసి మారేళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల సుదీర్ఘ కాలంలో నా వలన మీకు అందించిన సేవలు మరువలేవి అని మీలాంటి మంచి సంఘాలను వదిలిపెట్టి పోవాలంటే చాలా బాధ అనిపిస్తుందని కానీ విధి నిర్వహణలో తప్పనిసరి వెళ్లాల్సి వస్తుందని మీరు చూపించిన ఆదర అభిమానాన్ని ఏరోజు కూడా మర్చిపోను అని సరోజినీ నాయుడు గ్రామయ సంఘం పాలకవర్గ సభ్యులకు మరియు మహిళా సంఘాల సభ్యులకు వి ఓఏ కి అందరికీ మరి ఒకసారి కృతజ్ఞతలు తెలుపుకుంటూ నాలాగనే విజయ మేడం కూడా సహాయ సహకారాలు ఆదరించాలని కోరారు కార్యక్రమంలో సరోజినీ నాయుడు గ్రామ సంఘం అధ్యక్షులు ఉప అధ్యక్షులు సంఘ సభ్యులు వివో ఏ తో పాటు మహిళా సంఘ గ్రూపు సభ్యులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మదన్ మోహన్ పరామర్శ



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 9/ అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మో హన్ రావు పలు బాధిత కుటుంబ సభ్యుల ను మంగళవారం వారి ఇండ్లకు వెళ్లి పరా మర్శించారు నాగిరెడ్డి పేట్ మండలం వెం కంపల్లి గ్రామకాంగ్రెస్ పార్టీ నాయకుడు సు భాకర్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా కుటుంబసభ్యులను పరామర్శిం చారుఅనంతరంకాంగ్రెస్ పార్టీనియోజక వ ర్గ యూత్ ఉపాధ్యక్షుడు గులాం హుస్సేన్ తండ్రిఇటీవలమృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సం తాపాన్ని తెలిపారు ఎమ్మెల్యే వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి రామచంద్ర రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు

## చేనేత కార్మికుల కొరకు ప్రత్యేక వైద్య శిబిరం




కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 09/అక్షరం న్యూస్:

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల జమ్మికుంట పట్టణంలోని షత్రంజి చేనేత సంఘం లో గల చేనేత కార్మికుల కొరకు వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం ,ఎన్ సి డి క్యాంప్ ఏర్పాటు చేశారు. షత్రంజి చేనేత సంఘంలో గల 115మంది చేనేత కార్మికులకు ఆరోగ్య పరీక్షలు, ఎన్ సి డి పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ పెన్షన్ తీసుకుంటున్న కార్మికులకు ఎన్సీడీ పరీక్షలు నిర్వహించారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న చేనేత కార్మికులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఏం హెచ్ ఓ డాక్టర్ చందు శిబిరాన్ని సందర్శించి చేనేత కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత సీజనల్ డిసీజెస్ (వర్షాకాలంలో సంభవించే వ్యాధుల) మీద డ్రై డే మీద అవగాహన కల్పించారు. బీపీ, షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని ప్రభుత్వ మందులు సమర్థవంతంగా పనిచేస్తాయని,ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం,శు క్రవారం ఆరోగ్య ఉప కేంద్రాలలో జరుగుతుందని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వరుణ,డాక్టర్ మహెూన్నత పటేల్,హెల్త్ ఎడ్యుకేటర్స్ మోహన్ రెడ్డి,పంజాల ప్రతాప్ గౌడ్ షత్రంజి చేనేత సంఘం అధ్యక్షులు ఉడుత రమేష్, సూపర్వైజర్ అరుణ,ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు మంజుల,రజిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో నిత్యవసర కిట్ల పంపిణీ




కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్9/ అక్షరంన్యూస్

:ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మంగళవారం స్థానిక తహసిల్ కార్యాలయ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వర దబాధితులకుఆర్డీఓపార్థసింహారెడ్డి మున్సి పల్ కమిషనర్ మహేష్ తో కలిసిబియ్యం పప్పు పసుపు చింతపండు ఉప్పు చక్కెర మంచి నూనె తదితర వస్తువులతో కూడిన 120 నిత్యావసర కిట్లను బాధితులకు పం పిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నడూ చూడని విధంగా భారీ వర్షాలకు వరదలు పోటెత్తడంతో ప్రజలుఅనేక ఇబ్బం దులకు గురయ్యారని జలప్రళయం సంభ వించడంతో పంటపొలాలు కొట్టుకపోయి చెరువులకు గండ్లుపడి రహదారులు అస్త వ్యస్తమై రవాణా సౌకర్యానికి తీవ్ర ఇబ్బంది కలిగిందని తెలిపారు విపత్కర పరిస్థితుల్లో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించడం చాలా సంతోషకరమని అన్నారు అనంత రం లయన్స్ క్లబ్ గవర్నర్ సంజీవరెడ్డి తది తరులు మాట్లాడారు బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తు న్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్ ఎన్ఏ అమర్నాథ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ బసవేశ్వ ర రావు పిడిజి ఎల్ ఎన్ గంప రమేష్ పిడి జివెల్ ఎన్ నరసింహారాజులు విడిజి డి ప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ గిర్ధవర్ శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ ఆయా వా ర్డు ఇన్చార్జులు అంజయ్య సూర్య వర్ధన్ గంగాధర్ సుజాత కాశిరాం తదితరులు పాల్గొన్నారు

## సిరిసిల్ల పోచమ్మ గుడి కార్యనిర్వహణ అధికారి రాజన్న కు సన్మానం

- ఇల్లందకుంట దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు



కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 09/అక్షర న్యూస్:

ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో గోపగోని రాజన్న జూనియర్ అసిస్టెంట్ గా19 సంవత్సరాలు విధులు నిర్వహించినారు. తర్వాత కరీంనగర్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఈవోగా సిరిసిల్ల పోచమ్మ గుడిలో ఈవోగా పదోన్నతి పొందారని, పదోన్నతి పొంది మొదటిసారి ఇల్లందకుంట దేవస్థానానికి వచ్చిన ఈవో రాజన్న ని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో దేవస్థానంలో పూలమాలతో సత్కరించి శాలువాతో సన్మానం చేసి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సుధాకర్, ధర్మకర్తలు కిషన్ రెడ్డి ,గోపాల్ రెడ్డి, మల్లేష్ ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం దిష్టి బొమ్మ దగ్ధం

- బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రాస్తా రోకో



కరీంనగర్/ చిగురుమామిడి /సెప్టెంబర్ 9 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆద్వర్యంలో రాస్తా రోకో నిర్వహించి రాష్ట్ర సీఎం దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు యూరియా కేంద్ర ప్రభుత్వం యూరియా అందించడం లేదని చేసిన ఆరోపణలను ఖండిస్తూ రాష్ట్రానికి సరిపడ యూరియా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పంపిందని దానిని రైతులకు పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. అంతే కాకుండా చిగురుమామిడి మండల కి గత సంవత్సరం ఏప్రిల్ 1 వ తేది నుండి సెప్టెంబర్ 1వ తేది వరకు 15.33 మెట్రిక్ టన్నులు కేంద్రం నుండి పంపగా ఈ సంవత్సరం (2025)ఏప్రిల్ 1 వ తేది నుండి సెప్టెంబర్ 8 వ తేది వరకు 17.10 మెట్రిక్ టన్నుల యూరియా మన చిగురుమామిడి మండలానికి కేంద్రం లోని నరేంద్ర మోడి ప్రభుత్వం పంపిందని గతేడాది వర్షాకాలం సీజన్ కంటే 2.23 మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా వచ్చినా దానిని పంపిణీ చేయడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు అధికారుల సమన్వయ లోపం వల్లనే యూరియా కొరత ఏర్పడిందని అన్నారు .హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రైతులు అవసరానికంటే ఎక్కువ యూరియా తీసుకొని నిల్వ పెట్టుకున్నారని మాట్లాడటం రైతులను అవమానించడమేనని వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు చెప్పులు లైన్ లో పెట్టి పరిస్థితి రావడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత వైఖరే కారణమన్నారు. గత 11 సంవత్సరాలుగా రానటువంటి యూరియా కొరత ఇప్పుడే ఎందుకు వస్తుందని పరిపాలన చేత కాకపోతే వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గద్దె దిగాలని లేదంటే ఇప్పటికైనా వెంటనే రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళీ మనోహర్ ,ముంజ చంద్రయ్య ,మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, మధుసూదన్ రెడ్డి, జంగా శ్రీనివాస్ రెడ్డి, సతీష్ ,కంది శంకర్ బుర్ర శ్రీనివాస్ ,గంధే చిరంజీవి నదిగోట్టు కిరణ్ ,పడాల శ్రీనివాస్, పెసరి హరీష్ మామిడి రమేష్ గుళ్ళ వెంకటేశం చీముర్తి తిరుపతి బండి ఆది రెడ్డి పింగిలి రాంరెడ్డి బూత్ అధ్యక్షులు శ్యమకుర శేఖర్ రెడ్డి ధొంత కర్నకర్ ముద్ధిగిరి రాజు మొర సంపత్ రెడ్డి పెండ్యాల రాజేందర్ సంపత్ రెడ్డి బండి సందీప్ కయ్యం రజనీకాంత్ జూపాక రాకేష్ నమిలికొండ ప్రశాంత్ గోపాగొని శ్రీనివాస్ గుళ్ళ రాజు గుళ్ళ సంతోష్ యెన్నం సంతోష్ ఆకుల అజయ్ పీరల రవిందర్ సిద్దెంకి అనిల్ కంటే ప్రణయ్ జీరిపోతుల కుమార్ కట్ల సంపత్ మావురపు శరత్ నీల భూమయ్య పాల్గొన్నారు.

# కాళోజి స్ఫూర్తితో సమాజానికి సేవ చేయాలి

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్: డాక్టర్ లక్ష్మి నారాయణ



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 9/ అక్షరంన్యూస్:

కాలాన్నిఆయుధంగామార్చు కుని తన కవిత్వం రచనల ద్వారా ప్రజల కు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్ర జా కవికాళోజి నారాయణరావు స్ఫూర్తితో సమాజానికి సేవలందించాలని డిగ్రీ కళాశా ల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనారాయణ పేర్కొ న్నారు మంగళవారం కళాశాలలో తెలంగా ణ భాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకు న్నారు ఈ సందర్భంగా ఆయన కాళోజి చి త్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివా ళు లుఅర్పించారుఅనంతరంమాట్లాడుతూతెలంగాణ బతుకుకు వన్నెతెచ్చిన కవి కా ళోజీ అనిఆయన జీవితమే ఒక పోరాటమ ని నిజాంకు వ్యతిరేకంగా కవితలు రాసి గ ర్జించిన కవి యోధుడు కాళోజీ స్ఫూర్తితో స మాజానికి సేవ చేయాలనీ అన్నారు ఈ కా ర్యక్రమంలోతెలుగుశాఖ అధ్యక్షుడు ఐక్యూ ఏసి సమన్వయకర్త డాక్టర్ వి శంకరయ్య కాళోజీ జీవితంవ్యక్తిత్వం గురించి వివరిం చారు పుట్టుక నీది చావు నీది బతకంతా దే శానిది అన్నట్లు ఆయన జీవించారని చెబు తూ కాళోజీ రాసిన కవితలు వినిపించారు ఈ కార్యక్రమాన్ని కళాశాల సాంస్కృతిక వి భాగ సభ్యుడు చంద్రకాంత్ సమన్వయ ప రచగా అధ్యాపకులు డాక్టర్ అరుణ్ కుమా ర్ నాగానిక డాక్టర్ సిద్ధురాజు సంతోష్ డాక్ట ర్ గంగారెడ్డి కృష్ణ ప్రసాద్ రాణి డాక్టర్ గోదా వరి సంగీత స్వప్న సురేశ్ రెడ్డి మోయిన్ కి రణ్ కుమార్ మహమూద్ రాజు దశరథ్ త దితరులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఖిలాషాపురం హైస్కూల్లో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్),

సెప్టెంబరు 09: మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భారత రవిందర్ మాట్లాడుతూ దేశంలో తెలంగాణ భాష యాష సంస్కృతి సంప్రదాయాలు ప్రతిష్ఠమైనవని అన్నారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ అధ్యకురాలు లావణ్య, ఉపాధ్యాయులు రమేష్ శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో ట్రేడ్ ఎక్సపో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- ఎస్సై సాయి కృష్ణ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ



కరీంనగర్/ చిగురుమామిడి /సెప్టెంబర్ 9 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ఫోటో,వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19నుంచి 21వరకు మూడు రోజులపాటు జరిగే హైదరాబాదులోని నర్సింగ్ లోని ఓం కన్వెన్షన్ లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్ పోకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తుమ్మ చందులు పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కూన సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో చిగురుమామిడి ఎస్సై సాయికృష్ణ చేతులమీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులో నిర్వహించే ఈ కార్యక్రమంలో వివిధ రకాల కెమెరాలు,కొత్త ఉత్పత్తులను ఈ ఎక్స్ పోలో ప్రదర్శిస్తారని చెప్పారు.ప్రతి పల్లె నుండి ఫోటోగ్రాఫర్లు,వీడియో గ్రాఫర్లు వచ్చి ప్రదర్శనను తిలకించి అవసరం ఉన్న కెమెరాలను కొనుగోలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సిరి రవి,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు,ప్రధాన కార్యదర్శి భూమనన్న,కోశాధికారి మధుసూదన్,యూనియన్ మండల గౌరవ సలహాదారుడు మంచికట్ల కనకయ్య,బరిగెల సదానందం,పెనుకుల సురేష్,ప్రధాన కార్యదర్శి మ్యాదర అనిల్ కుమార్,కోశాధికారి మల్యాల వెంకటేష్, బోయిని సంపత్,పెందోట రఘునాథాచారి,మెరుగు శ్రీనివాస్,ముక్కెర శేషు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# సమాజాన్ని జాగృతం చేసిన కవి కాళోజి నారాయణరావు

- ఎల్లారెడ్డి ఆర్ డి ఓ: పార్థసింహారెడ్డి



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 9/ అక్షరం న్యూస్:

సమాజాన్ని జాగృతం చేసి న ప్రజాకవి కాళోజి నారాయణరావు అని ఎల్లారెడ్డి ఆర్ డి ఓ పార్థసింహారెడ్డిఅన్నారు మంగళవారం ఆర్డిఓ కార్యాలయంలో కాళో జి జయంతిని ఘనంగా నిర్వహించారు ఆ యన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాళోజి తెలుగు భాషకు యాసకు వన్నె తె చ్చారని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కార్యాలయ సిబ్బంది పా ల్గొన్నారు

# ఎస్సి,ఎస్టి కేసులలో బాధితులకు సత్వరమే న్యాయం జరగాలి...

- తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్



బెల్లంపల్లి, సెప్టెంబర్ 09( అక్షరం న్యూస్ )

మంచిర్యాల జిల్లాలో ఎస్సీ ఎస్టీ కేసు ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ వెల్లడించారు. మంగళవారం రోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాపాలనాధికారి కుమార్దీపక్,తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్,మంచిర్యాల డిసిపీ భాస్కర్ ల ఆధ్వర్యంలో ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ,విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం జరిగింది.అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఎక్స్ గ్రేషియాను త్వరగా ఇప్పించాలని అలాగే ఎస్సి,ఎస్టి కేసు ఫిర్యాదులను ఎలాంటి జాప్యం చేయకుండా కేస్ రిజిస్టర్ చేయాలని,అట్రాసిటీ కేసులలోత్వరగా ఇన్వెస్టిగేషన్ చేయాలనీ,హత్య కాబడిన కుటుంబాలకు,హత్యాచార బాధితులకు డబుల్ బెడ్రూమ్స్ ఇండ్లను మంజూరు చేయాలని,కుల ధ్రువీకరణ పత్రాలను ఆలస్యం చేయకుండా త్వరగా మంజూరు చేయాలనీ తహసిల్దార్ లకు కలెక్టర్ ఆదేశాలుఇవ్వాలని ఎస్సి,ఎస్టీ కమిషన్ సభ్యులు ప్రవీణ్ సూచించారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ,డి ఎస్ డి ఓ దుర్గప్రసాద్,ఎస్సి,ఎస్టీ కోర్ట్ పిపి రమణారెడ్డి, వయోజన అధికారి పురుషోత్తంనాయక్,మంచిర్యాల,బెల్లంపల్లి ఏసీపీ లు ప్రకాష్ ,రవికుమార్,సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు, డీవీఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న గండ్రపల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షులు గాదె ప్రభాకర్ పటేల్



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 09/అక్షరం న్యూస్:

జమ్మికుంట మండలం లోని గండ్రపల్లి గ్రామంలో ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ తన వంతు సహకారం అందిస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ తన స్వగ్రామంలో బొల్లేని రాజేశ్వరరావు అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలవగానే తనవంతుగా పేదకుటుంబానికి 25 కిలోల బియ్యం, పుల్లయ్య లింగారావు నగదు 2000 రూపాయలు బాధ్యత కుటుంబానికి చెందిన చిన్న కుమారుడు బొల్లేని శ్రీనివాస్, మనవడు వెంకటేష్ సహకారాన్ని అందించారు. భవిష్యత్తులో కుటుంబాన్ని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని గాదే ప్రభాకర్ భరోసా కల్పించారు.

# ఘనంగా కాళోజీ నారాయణ జయంతి వేడుకలు..




కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 09/అక్షరం న్యూస్:

స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మంగళవారం కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 1914 సెప్టెంబర్ 9 న జన్మించిన కాళోజీ నారాయణ రావు ఆయన జీవితం కలంతో తెలుగు యాస, తెలుగు భాష మీద ఎన్నో రచనలు చేసి స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమంలో ఆయన రచనలతో ప్రజలను చైతన్య పరిచారన్నారు. ఆయన 1992 లో పద్మ విభూషణ్ అవార్డు అందుకున్న రెండోవ వ్యక్తిగా పేరు పొందారని, ఆయన 2002 నవంబర్ 13 న పరమపదించారని, ఆయనను గుర్తు చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని తెలుగు భాష దినోత్సవంగా నిర్వహించాలన్నారు. ఆయన మన మాతృభాష తెలుగు భాష గురించి ఎన్ని రచనలు చేసి, ప్రజలను ఉత్తేజ పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, టిపోబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందంలతో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి చేతుల మీదుగా ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ




ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 09(అక్షరం న్యూస్)

హైదరాబాదులో రాష్ట్ర కార్మిక శాఖ ఉపాధి శిక్షణ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతులమీదుగా ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ను ఆవిష్కరించారు తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఫోటో ఎడిట్ పాయింట్ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఈనెల 19 20 21వ తేదీన జరగనున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పో విజయవంతం చేయాలని తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ రాష్ట్ర పిఆర్ఓ చంద్రశేఖర్ గౌడ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ జిల్లా కోశాధికారి అల్లం సతీష్ కుమార్ పాల్గొన్నారు

# యూరియా కోసం అరిగోస పడుతున్న రైతులు



ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 09(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రోమోర్ ఎరువుల దుకాణం వద్ద మంగళవారం యూరియా బస్తాల కోసం రైతులు బారులు: తీరారు. ఉదయం 5 గంటల నుంచి వివిధ గ్రామాలకు చెందిన రైతులు వందలాది మంది తరలివచ్చి క్యూ లైన్ లలో నిలబడ్డారుఒక యూరియా బస్తా కోసం అరిగోస పడుతున్నామని రైతులు చెబుతున్నారు. 7రోజుల నుంచి దుకాణాలు మరియు గోదాముల చుట్టూ తిరుగుతున్నాము కానీ యూరియా బస్తాలు మాత్రం దొరకడం లేదు పొలం వద్ద పనులు చేయకుండా రాత్రి, పగలు అన్నే తేడా లేకుండా గోదాముల చుట్టూ తిరగడం ఏంటి అని యూరియా బస్తాల కోసం కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడితే రెండు ఎకరాలకు ఒక బస్తా యూరియా ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటినా రైతులకు సరిపడా యూరియా ఐస్తాలు వచ్చేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని, అలాగే రైతుకు సరిపడ్డ యూరియ బస్తాలు ఇవ్వాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## మాజీ జెడ్పిటిసి జగదీష్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 09

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,మాజీ జెడ్పిటిసి సభ్యులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఇబ్రహీంపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగాయి ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు హాజరై లింగాల జగదీష్ చందర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ ఉపాధ్యక్షులు మోర్తాల ప్రభాకర్, యువత అధ్యక్షుడు చింత హరీష్, మాజీ వార్డ్ మెంబర్ చింత నరేష్, ఎండి యాకుబ్ పాషా, గ్యార నాగరాజు, చిన్న బాసుపల్లి రాములు, మాటూర్ పోశెట్టి, సుద్దాల ప్రకాష్, చింత సుధీర్, గ్యాదర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఫిట్ సెక్రటరీని పరమర్శించిన నాయకులు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 09 అక్షరం న్యూస్:

ఏఎల్పి గని టీబీజీకేఎస్ మాజీ ఫిట్ సెక్రటరీ దాసరి మల్లేష్ ఆర్జి 3 ఓసిపి2లో వర్క్ షాప్ లో గత వారం రోజుల క్రితం పని ప్రదేశంలో జరిగిన ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా మంగళవారం మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి పరామర్శించారు.సంఘటన జరిగిన వివరాలను ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు .ఎడమచేతి రెండు వేళ్ళు గాయం కాగా అందులో ఒకటి కొంత భాగం తీసివేశారని వివరించారు. ఆరోగ్య పరిస్థితి మెరుగు అయ్యేంతవరకు మెరుగైన వైద్య సాయం అందేలా పూర్తి చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఆర్జీ 3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య ,ఐలి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, టీబీజీకే సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, ఈసంపల్లి రమేష్, దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి ,బోయిన్పల్లి శ్రీకాంతరావు, పిట్ సెక్రటరీలు వేముల రవిశంకర్, వివి గౌడ్, చిప్ప సురేష్, బొడ్డు వినయ్, సుద్దాల తిరుపతి, వీరగోని సంతోష్ గౌడ్, శ్రీకాంత్, సురేష్, చిరంజీవి, రమేష్ తదితరులున్నారు.

## ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలని తహసిల్దార్ కు వినతిపత్రం



ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 09(అక్షరం న్యూస్)

ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలని ఓదెల తహసిల్దార్ దిరాజ్ కుమార్ కు. వినతిపత్రం ఇచ్చిన ప్రెస్ క్లబ్ సభ్యులుఓదెల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పని సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలని మంగళవారం తహసిల్దార్ దిరాజ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ -కార్యాలయ నిర్మాణం కొరకు స్థలం మంజూరు చేయాలనిఅన్నారు అదేవిధంగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నామని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన స్థానిక సమాచారాన్ని ప్రింట్ మరియు పిడిఎఫ్ పేపర్లు యూట్యూబ్ ఛానల్స్ ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేస్తున్నాం. ఈ క్రమంలో మేము ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పటికీ సొంత ఖర్చులతో 2022 లో ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ ను స్థాపించుకొని అద్దె భవనాల్లో మా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తలు అందించాల్సిన మేము సొంత భవనం లేని కారణంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం.ప్రజల పక్షాన ప్రభుత్వంతో సన్నిహితంగా పనిచేస్తున్న మేము చేస్తున్న విజ్ఞప్తి ఏమనగా... మా ప్రెస్ క్లబ్ భవిష్యత్తులో సుస్థిరంగా, సమర్థవంతంగా నిర్వహించుకొనుట కొరకు, మరియు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయడం కొరకు భవన నిర్మాణం అవసరమై ఉన్నది.కావున ప్రెస్ క్లబ్ నిర్మాణం కొరకు అవసరమైన స్థలం ప్రభుత్వ భూమిని మండల కేంద్రమైన ఓదెలలో కేటాయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చెరుకు శంకర్ ప్రధాన కార్యదర్శి మారం తిరుపతిరెడ్డి సలహాదారుడు ఇరుకుల వీరేశం రాచర్ల తిరుపతి తోపాటు తదితరులు పాల్గొన్నారు

### గింజ కటింగ్ లేకుండా చేస్తా అని గింజలే పండకుంటా

# చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే దాసరి






ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 09


(అక్షరం న్యూస్) 19 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులను హరిగోశ పెడుతుందని పంటను కాపాడుకునేందుకు రైతు యూరియా బస్తాల కోసం పడరాని పాట్లు పడుతున్నారని రాత్రి అనక పగలనక యూరియా కోసం క్యూ లైన్ లో నిల్చొని ఎన్నో అవస్థలు పడ్డ చివరికి ఒక్క బస్తా కూడా దొరకని పరిస్థితి కూడా దాపరించిందని ఈ ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితులు వచ్చాయని దాసరి మనోహర్ రెడ్డి మండిపడ్డారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలోని యూరియా కావాలి పంటలు కాపాడాలి అనే నినాదంతో ఓదెల గ్రామం నుండి మండల కేంద్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు అనంతరం స్థానిక తహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 19 నెలలు గడుస్తున్న రైతులకు సమృద్ధిగా ఎరువులు అందించలేని పరిస్థితి ఎదురైంది రైతులు రాత్రి అనక పగలనకా పంట పొలాలను వదిలిపెట్టి ఈ ఊరికి వస్తున్నాయి బస్తాలు ఆవురికి వస్తున్నాయి బస్తాలు అంటే ప్రతి ఊరికి పరిగెత్తి పంటలు కాపాడుకోవడం కోసం క్యూ లైన్ లో నిలబడితే చివరికి ఒక్క భర్త కూడా దొరకని పరిస్థితి నెలకొన్నదని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ఎరువుల బస్తాల కోసం ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడ్డ పరిస్థితులు కనబడలేదని అని అన్నారు ఒక గింజ కటింగ్ కాకుండా చూస్తానని చెప్పి మొత్తం గింజలే పండకుంట చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు రైతులు రోడ్డుపై కచ్చి ఒక్క యూరియా బస్తా కోసం ఇంత అవస్థ పడుతున్న కనీసం అధికారులకు గాని నాయకులకు గాని ఏ మాత్రం కనిపించడం లేదా అని అన్నారు నాయకులకు ఆస్తులు సంపాదించుకోవడమే తెలుసు తప్ప రైతులు పడుతున్న గోసను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు వెంటనే ప్రభుత్వం ముఖ్యమంత్రి చొరవ తీసుకొని రైతులకు సమృద్ధిగా ఎరువుల బస్తాలు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట రాముల యాదవ్ సర్పంచులు గుండేటి మధు యాదవ్ ఆళ్ల రాజిరెడ్డి తోపాటు మండలంలో మాజీ సర్పంచ్లు మాజీ ఎంపిటిసిలు పార్టీ కార్యకర్తలు రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## రఘునాథపల్లి మండలానికి 15 మంది జిపిఓలు వచ్చేశారు...

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 09:

గ్రామాల్లో మళ్లీ రెవెన్యూ వ్యవస్థ పని చేయనుంది..గతంలో గ్రామాల్లో వీఏవోలు, వీఆర్వోలుగా ఉన్న వ్యవస్థ...ప్రస్తుతం జీపీవో (గ్రామ పరిపాలన అధికారి)గా మారింది. పూర్వ వీఆర్వోలు ఎట్టకేలకు రెవెన్యూ శాఖలోకి వచ్చేశారు. వారిని గ్రామ పాలన అధికారులుగా (జీపీవో)గా ప్రభుత్వం నియమించింది. గతంలో ఉన్న వీఆర్వోల ను ఇకనుంచి జీపీవోలుగా పిలువనున్నారు. మండలంలోని 36 గ్రామ పంచాయతీలకు గాను 19 రెవెన్యూ గ్రామాలున్నాయి. మండలానికి ప్రస్తుతం కలెక్టర్ 15 మంది జీపీవోలను కేటాయించారు. పోస్టింగ్ లు పొందిన జీపీవోలు మం గళవారం తహసీల్దార్ పణికిషోర్ ను కలిసి విధుల్లో చేరారు. జీపీవోల నియామకంతో గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలకుదరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి పోర్టల్ తో పరిష్కారం దొరుకుతుందని రైతులు ఆశాభావంతో ఉన్నారు. భూ భారతితో గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పూర్తిగా పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వంగ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించగా, ఒక్కో గ్రామం నుంచి భూ సమస్యల పరిష్కారం కోసం వందల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. కానీ రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరతతో పాటు సర్వేయర్ల కొరత కారణంగా సమస్యలు పరిష్కారానికి ఆమడ దూరంలోనే నిలిచి పోయాయి, మేకల గట్టు ( ఝాన్సీ రాణి ) ఖి లాషాపురం 1( కొమురయ్య ) ఖిలాషా పురం 2( అనిత) అశ్వరావు పల్లి ( ఐలమల్లయ్య) పతే షాపూర్ ( వనలేశ్వర్) ని డిగొండ ( వేణు ) శ్రీమన్ నారాయణపురం ( అంజమ్మ) రఘునాథపల్లి ( పి, శ్రీనివాస్ ) కోమల్ల ( విశ్వేశ్వర్ రావు) కురుచపల్లి ( ఎన్ పరుశరాములు ) కంచనపల్లి ( వి రమేష్ ) బానాజీపేట( జి, రవీందర్ ) గబ్బెట( డి, కళ్యాణి ) మాదారం ( యు, శ్రీధర్ ) కోడూరు( శారద) లు జిపిఓ లుగా వచ్చారు

## ఉత్పత్తి దశలో ప్రవేశపెట్టిన ఎన్టిపిసి మూడు యూనిట్లు.. 5, 7, 2 యూనిట్లు ప్రారంభం... డిమాండ్ లేక 1000 మెగావాట్లు నిలుపుదల



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ విద్యుత్ డిమాండ్ లేకపోవడంతో రామగుండం ఎన్టిపిసి లో నిలిపివేసిన ఐదు యూనిట్లలో మూడు యూనిట్లు తిరిగి ఉత్పత్తి దశలో ప్రవేశపెట్టారు. 500 మెగావాట్ల5, 7 యూనిట్, 200 మెగావాట్ల రెండవ యూనిట్ లను లైటప్ చేసి ప్రారంభించారు. మంగళవారం ఈ మూడు యూనిట్లు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడుస్తున్నాయి. అయితే దేశవ్యాప్తంగా ఇంకా విద్యుత్తుకు డిమాండ్ లేకపోవడంతో 200 మెగావాట్ల మూడవ యూనిట్, 800 మెగావాట్ల తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ రెండవ యూనిట్ ఇంకా స్టార్ట్ చేయలేదు. ప్రస్తుతం వెయ్యి మెగావాట్ల విద్యుత్పత్తికి అంతరాయం కలిగింది. విద్యుత్తు డిమాండ్ పెరిగితే ఈ యూనిట్లలో కూడా విద్యుత్ ఉత్పత్తి జరపడానికి ఎన్టిపిసి సిద్ధంగా ఉంది. 500 మెగావాట్ల ఆరో యూనిట్ వార్షిక మరమ్మతుల్లో ఉంది. మరో 5 రోజుల్లో ఈ యూనిట్లో కూడా విద్యుత్ ఉత్పత్తి జరిగే అవకాశం ఉంది వార్షిక మరమ్మతులు పూర్తిచేసి విద్యుత్తు అవసరాలు పెరిగితే యూనిట్ లైట్ అప్ చేయడానికి సన్నహాలు జరుగుతున్నాయి. గత వారం రోజులుగా ఎన్టిపిసి రామగుండంలో 5 యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోవడం వల్ల వార్షిక లక్ష్యసాధనకు ఆటంకం కలిగింది.

## చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి కాళోజీ నారాయణ రావు

• ఆర్జి-3 జిఎం




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 09 అక్షరం న్యూస్:

తెలంగాణ ప్రజల గుండెల్లో, చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి ప్రజాకవి, తెలంగాణ ఉద్యమకారుడు స్వర్గీయ శ్రీ కాళోజీ నారాయణరావు అని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.మంగళవారం జిఎం కార్యాలయం నందు నిర్వహించిన స్వర్గీయ కాళోజీ నారాయణ రావు గారి 111వ జయంతి వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతిధ్వనిగా కొనియాడబడతారని, రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారంగా కవిత్వం రాసిన ప్రజాకవిగా నిలిచారని తెలిపారు.నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను కలమెత్తాడని, స్వాతంత్ర్యసమరయోధుడని, 1992 సంవత్సరంలో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్ పొందాడని, అతని జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించిందని, వారి పేరున ఆరోగ్య విశ్వవిద్యాలయం, కాళోజీ కళాక్షేత్రం ఏర్పాటు చేసి తెలంగాణ సమాజం వారి సేవలను గౌరవించిందన్నారు. తెలంగాణ సాధనకు ఆయన చేసిన కృషి, దృఢ సంకల్పం రాష్ట్ర చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగధిపతి బి.సుదర్శనం, సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్, ఏరియా సర్వే అధికారి జనార్ధన రెడ్డి, డిప్యూటీ ఎస్టేట్స్ మేనేజర్ కె.ఐలయ్య తోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ శాంతి ర్యాలీకి తరలి వెళ్లిన లంబాడీలు




జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబరు 09:

లంబాడీలపై దుష్ప్రచారాలను మానుకోవాలని డిమాండ్ చేస్తూ వరంగల్ లో మం గళవారం నిర్వహించే శాంతి ర్యాలీకి మండలం నుండి లంబాడీలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు, అంతకుముందు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు, తరలి వెళ్లిన వారిలో లంబాడీల అఖిల పక్షం కమిటీ జిల్లా కన్వీనర్ కొర్ర రాజేందర్ నాయక్, గుగులోతు కొంరెల్లి, మూడు తిరుపతి, బిక్షపతి నాయక్, కొర్ర శంకర్, మల్లేష్, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్, విజయవాడల్లో ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్స్

**హైదరాబాద్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా చిరు ?**



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'ఓజీ' సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ, అభిమానుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా, సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఈ నెల 19న విజయవాడ, 21న హైదరాబాద్ లో రెండు భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్లు- నిర్వహించనున్నట్టు- సమాచారం. హైదరాబాద్ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశముందని సినీ వర్గాల్లో బలమైన చర్చ సాగుతోంది. తమ్ముడు పవన్ కళ్యాణ్ సినిమాకు అన్నయ్య చిరంజీవి వస్తే, అది మెగా ఫ్యాన్స్‌కి డబుల్ సెలబ్రేషన్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. చిరు-పవన్ కలిసి చాలా కాలం తరువాత ఒకే వేదికపై కనిపించనుండడం ఈ ఈవెంట్‌కు మరింత ప్రత్యేకతను తెస్తుంది. 'ఓజీ' పై అంచనాలు నేడు దేశీయ మార్కెట్‌లో మాత్రమే కాదు, విదేశాల్లో కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. నార్త్ అమెరికాలో ఇప్పటికే లక్షలాది టికెట్లు అడ్వాన్స్ బుకింగ్‌లో అమ్ముడవుతున్నాయి. అక్కడి డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఈ ఫిల్మ్ పెద్ద హిట్టు- అని ముందే ఊహిస్తున్నాయి. టీజర్, గ్లింప్స్, సాంగ్స్‌కు భారీ రెస్పాన్స్ రావడం వలన ఈ క్రేజ్ మరింత పెరిగింది. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నట్టు- సమాచారం. అంతేకాదు, డ్యూయెల్ పాత్ర పోషించినట్టు- ఇండస్ట్రీ టాక్. ఈ చిత్రం ద్వారా పవన్ తన ఫ్యాన్స్‌కి మళ్లీ మాస్ ట్రీ-ట్ ఇవ్వాలని ఫిక్స్ అయిపోయాడు. ఇటీ-వల హరిహర వీరమల్లుతో నిరాశలో ఉన్న అభిమానులు, క్షవ ద్వారా ఊపిరి పీల్చుకోవాలని భావిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా చేస్తున్నాయి . ఓజీ బ్యాగ్రౌండ్ స్కోర్ మరో లెవెల్‌లో ఉండబోతుందని టాక్. ఈ సినిమా కోసం థమన్ బాగానే హార్డ్ వర్క్ చేస్తున్నాడట.

## సల్మాన్ బ్యాటిల్ ఆఫ్ గల్వాన్

**కల్నల్ సంతోష్ బాబుపాత్రలో కండలవీరుడు**

బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వార్ డ్రామా 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' . ఈ సినిమాకు అపూర్వ లాఖియా దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ బ్యూటీ- చిత్రాంగద సింగ్ కథానాయికగా నటించబోతుంది. సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం ఇది. భారతదేశం-చైనా సరిహద్దులో 2020లో జరిగిన గల్వాన్ లోయ సంఘటన ఆధారంగా ఈ సినిమా తెరకెక్కబోతుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభించినట్లు- సల్మాన్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఇక ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ తెలంగాణకు చెందిన వీర సైనికుడు, గల్వాన్ వీరుడు కల్నల్ సంతోష్ బాబు పాత్రలో నటించబోతున్నట్లు- సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## అర్లి (టీ)లో ఘనంగా కొంచవలి జాతర

**- సాయి వైకుంట ట్రస్ట్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ పంపిణీ**



సెప్టెంబర్ 9 / అక్షరం న్యూస్ ఆదిలాబాద్ జిల్లాలోని భీంపూర్ మండలం అర్లి (టీ)లో మంగళవారం కొంచవలి జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ జాతరకు భీంపూర్, తాంసి, తలమడుగు, జైనథ్, ఆదిలాబాద్ మండలాల ప్రజలతో పాటు సరిహద్దున గల మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తులందరికీ ప్రముఖ వైద్యుడు డాక్టర్ రవి కిరణ్ యాదవ్ కు చెందిన సాయి వైకుంట ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ చేశారు. దీంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, వివిధ మండలాల ప్రజలు పాల్గొన్నారు.

# క్రిష్-4 సీరిస్‌కు రెడీ అంటున్న హృత్రిక్

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన చిత్రాల్లో 'క్రిష్' విశేష ఆదరణను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి కొనసాగింపుగా 'క్రిష్ 3' తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఈ ఫ్రాంచైజీలోనే 'క్రిష్ 4' రానుంది. దీనికి హృతిక్ రోషన్ దర్శకత్వం వహించనున్నారు. అయితే భారీ బడ్జెట్ కారణంగా దీని షూటింగ్‌ను ప్రారంభించలేకపోతున్నట్లు- హృతిక్ తండ్రి రాకేశ్ రోషన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. తాజాగా దీనిపై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. బడ్జెట్‌పై అవగాహన వచ్చిందన్నారు. తాము ఎంత ప్రయత్నించినా ఈ సినిమాకు బడ్జెట్ సమకూరడం లేదని అందుకే ఇది ఆలస్యమవుతోందని గతంలో రాకేశ్ తెలిపారు. నాలుగో భాగాన్ని మరింత గ్రాండ్‌గా తీయాలని ఒకవేళ బడ్జెట్ తగ్గించాలని చూస్తే.. ఈ చిత్రం ఓ సాధారణ కథలా అయిపోతుందని చెప్పారు. తాజాగా దీనిపై ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'స్క్రిప్ట్ రాయడానికి పెద్దగా సమయం పట్టదు. కానీ, బడ్జెట్ విషయంలో ఒత్తిడి వల్లే ఇన్ని రోజులు ముందుకువెళ్లలేకపోయాం. ఇప్పుడు ఈ సినిమాకు ఎంత బడ్జెట్ అవుతుంది అనే దానిపై మాకు అవగాహన వచ్చింది. ప్రస్తుతం దీని పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రీ ప్రొడక్షన్ పనులకు ఎక్కువ సమయం ప-÷-టటొ-చ్చు. వచ్చే ఏడాదిలో చిత్రీకరణను ప్రారంభిస్తాం. 2027లో దీన్ని మీ ముందుకు తీసుకురావాలని భావిస్తున్నామని తెలిపారు. 'క్రిష్' సిరీస్ చిత్రాలకు దర్శకత్వం వహించిన రాకేశ్ రోషన్ నాలుగో భాగానికి కూడా తెరకెక్కించనున్నారని గతంలో వార్తలు వచ్చాయి. వాటికి చెక్ పెడుతూ తన కుమారుడు హృతిక్ రోషన్ దర్శకత్వంలో 'క్రిష్ 4' వస్తుందని తెలిపారు. ఇక ఈ సిరీస్ చిత్రాలు వరుసగా 2003, 2006, 2013 సంవత్సరాల్లో విడుదలైన విషయం తెలిసిందే.



# కేకేఆర్‌లో నాకు గౌరవం దక్కలేదు

**అందుకే కేకేఆర్ నుండి బయటకు వచ్చా**

**శ్రేయాస్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు**

ఐపీఎల్ 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు టైటిల్ అందించిన శ్రేయాస్ అయ్యర్ ఆ వెంటనే జట్టును వీడాడు. అసలు కేకేఆర్ నుంచి ఎందుకు బయటకు వచ్చాడని అప్పట్లో తెగ రూమర్స్ వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వాటన్నింటికి క్లారిటీ ఇచ్చాడు. పంజాబ్ కింగ్స్‌లో తనకు లభించిన గౌరవం కేకేఆర్‌లో లేదని తెలిపాడు. పంజాబ్ జట్టులో స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోగలిగానని, కేకేఆర్‌లో మాత్రం చర్చల్లో భాగస్వామినే కానీ పూర్తి స్వేచ్ఛ లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఐపీఎల్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా పేరు తెచ్చుకున్న శ్రేయాస్ అయ్యర్.. కోల్‌కతా నైట్ రైడర్స్‌కి ట్రోఫీ అందించి బయటకొచ్చాడు. కేకేఆర్ ఫ్రాంఛైజీనే అయ్యర్‌ని వదిలేసిందని కొందరు అంటుంటే.. తానే బయటకు వచ్చానని శ్రేయాస్ అయ్యర్ అంటున్నాడు. పంజాబ్ కింగ్స్‌లో దక్కిన గౌరవం.. కేకేఆర్‌లో లేదంటూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు చేర్చి వెంట్రుకవాసిలో టైటిల్‌ను కోల్పోయిన శ్రేయాస్ అయ్యర్ .. కేకేఆర్‌లో తాను పూర్తిగా ఇమడలేక పోయానని ఎమోషనల్ అయ్యారు. చర్చల్లో భాగంగా మాత్రమే ఉన్నానని, కానీ పూర్తి స్థాయి స్వేచ్ఛ దక్కలేదని చెప్పాడు. అయితే, పంజాబ్ కింగ్స్ మేనేజ్‌మెంట్, కోచ్‌లు మాత్రం తన మాట వినాలనే తపన చూపారని.. అందుకే కెప్టెన్సీలో స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నానంటూ వెల్లడించాడు. నేను కెప్టెన్‌గా, ఆటగాడిగా జట్టుకు చాలా ఇస్తాను. నాకు గౌరవం దక్కితేనే అన్నీ సాధ్యమవుతాయి. పంజాబ్ కింగ్స్‌లో అదే జరిగింది. అక్కడ కోచ్‌లు, మేనేజ్‌మెంట్, ఆటగాళ్లు.. అందరూ నాకు అండగా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన ఉత్సాహంతో జట్టులో చేరినప్పుడు వాళ్లంతా నా మాట వినాలనే తపన చూయించారు. ఆ కారణంతోనే మైదానంలో, బయటా నేను స్పష్టమైన నిర్ణయాలు తీసుకోగలిగాను. మేనేజ్‌మెంట్, కోచ్‌లతో జరిగే ప్రతి మీటింగ్‌లో పాల్గొని వ్యూహాత్మకంగా సహకరించడం నాకు చాలా ఇష్టం" అని తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ నుంచి శ్రేయాస్ అయ్యర్ బయటకు రావడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే, తాను తీసుకున్న నిర్ణయం వెనుక తెలియని బాధ ఉందని శ్రేయాస్ మాటల్లోనే తెలిసింది. కేకేఆర్‌లో కెప్టెన్‌గా వ్యవహరించినప్పటికీ, పంజాబ్‌లోలా పూర్తి స్వేచ్ఛతో వ్యవహరించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. కేకేఆర్‌లో నేను చర్చల్లో భాగమే అయినా.. పూర్తిగా ఇమడలేక పోయాను. కానీ ఇప్పుడు ఉన్న స్థాయికి రావడానికి మాత్రం చాలా కష్టపడ్డాను అని శ్రేయాస్ అయ్యర్ వెల్లడించాడు. ఐపీఎల్, దేశవాళీ, వన్డే క్రికెట్‌లో రాణించిన శ్రేయాస్ అయ్యర్‌ను బీసీసీఐ పూర్తి స్థాయిలో గుర్తించకపోవడం బాధాకరం. ఐపీఎల్ తర్వాత ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో ఛాన్స్ ఇవ్వని బీసీసీఐ, ఆసియా కప్ 2025 స్క్వాడ్‌లో కూడా మొండిచేయి చూయించింది. శ్రేయాస్‌ను కావాలనే పక్కనబెడుతున్నారన్న విమర్శలు ఎక్కువవ్వడంతో.. ఆస్ట్రేలియా ఏతో జరిగే అనధికారిక నాలుగు రోజుల టెస్టు సిరీస్‌లో భారత్ ఏ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక చేశారు.



# జేబీపీ అసెంబ్లీ అధ్యక్షులుగా నాగుల రవికుమార్ నియామకం

- **స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.**

భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / సెప్టెంబర్ 9 / అక్షరం న్యూస్ - : జై భీమ్ రావు భారత్ పార్టీ (జేబీపీ) కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షులుగా కొత్తగూడెం పట్టణం గంగాబిషన్ బస్తీ కి చెందిన నాగుల రవికుమార్ ను మంగళవారం జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ నియమించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ ఎవరైతే దెబ్బలు తింటారో వాళ్లే కేకలు వెయ్యాలని చెప్పిన మహాత్మ జ్యోతిబా పూలే వ్యాఖ్యలను బహుజనులు ఆదర్శంగా తీసుకొని, సమానత్వం కోసం,తమ హక్కుల కోసం ధైర్యంగా పోరాడాలని పేర్కొన్నారు. అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్ మాట్లాడుతూ త్వరలో అసెంబ్లీ వ్యాప్తంగా పర్యటించి పట్టణ,మండల కమిటీల నిర్మాణం చేస్తానని,పోలింగ్ బూత్ స్థాయి వరకు కమిటీ లు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం కృషి చేస్తానని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలను చైతన్యపరిచి వారిని మమేకం చేసి ప్రజా ఉద్యమాలు చేపడుతామని అన్నారు. బహుజనులు నూతన రాజకీయ శక్తిగా ఎదగాలన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానమే బహుజనులకు రక్షణ అని తనపై నమ్మకంతో అసెంబ్లీ అధ్యక్షుడుగా నియమించిన జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ కు,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ లకు మరియు తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు లకు ధన్యవాదాలు తెలిపారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609